కరీంనగర్
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
గురువారం 14 మార్చి 2024 11పేజీలు

# తహసీల్దార్ ఇంట్లో ఏసీబీ సోదాలు



**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట మండల తహసీల్దార్ రజనీ నివాసంలో బుధవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు జరిపారు. రజని ప్రస్తుతం హనుమకొండలోని స్వగృహం నుండి ప్రతిరోజు జమ్మికుంటకు విధులకు వస్తున్నది. బుధవారం ఉదయం నుండి హైదరాబాద్ హన్మ కొండకు చెందిన ఎసిబి అధికారులు కేఎల్ఎన్‌రెడ్డి కాలనీలోని ఆమె ఇంటితో పాటు సమీప బంధువుల ఇంటిలో సైతం తనిఖీలు నిర్వహించారు. ప్రస్తుతం జమ్మికుంటతో పాటు వరంగల్ జిల్లాలో పలు మండలాలలో తహసీల్దార్‌గా పనిచేసిన సమయంలో ఆదాయానికి మించి ఆస్తులు కూడగట్టారన్న ఫిర్యాదు మేరకు అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు సోదాలు జరుపుతున్నారు.



# నేను పక్కా లోకల్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

- బూతులకు కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ ఆయనో పెద్ద అవినీతిపరుడు
- వినోద్ కుమార్ వలస పక్షి..
- రసమయివి రాసలీలలు, భూకబ్జాలు
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

2 లో...



# పల్లెల్లో తాగునీటి కష్టాలు..

## - మరమ్మత్తులకు నోచుకోని చేతి పంపులు
## - పట్టించుకోని అధికారులు..



**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో వేసవి ఆరంభంలోనే త్రాగునీటికి కరువు ఏర్పడింది. గుక్కెడు నీళ్ల కోసం ప్రజలు పుట్టెడు కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఉన్న చేతి పంపులు మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో నీళ్ల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కలుషిత నీటిని త్రాగుతూ రోగాల భరిన పడుతున్నారు. నీటి సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎవరూ పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గల చేతి పంపుతో పాటు వివిధ వార్డులలో ఉన్న బోరు బావులకు మరమ్మతులు చేయకుండా (మిగతా 2లో)

## కలెక్టరేట్ గార్డెనింగ్ నిర్వహణలో

# ఘరానా మోసం

**సూర్య జగిత్యాల**

- ఎలాంటి ఒప్పందం కుదుర్చుకోకుండా కూలీలతో వెట్టిచాకిరి
- 10 నెలలు గడుస్తున్న చెల్లించని జీతం
- కనీసం కనికరం చూపని అధికారులు
- ఆర్టిఐ దరఖాస్తు ద్వారా విషయం బట్టబయలు

2 లో...





# భారతదేశ ప్రజలే నా కుటుంబం

- అణగారిన వర్గాల సంక్షేమమే ధ్యేయం
- పీఎం సూరజ్ పోర్టల్ ప్రారంభంలో ప్రధాని నరేంద్ర మోదీ
- కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారతదేశ ప్రజలే తన కుటుంబమని, అణగారిన వర్గాల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఎస్సీ, ఎస్టీ ఓబీసీ, పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పీఎం సూరజ్ పోర్టల్ ను ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ పద్ధతిన ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ ఆడిటోరి యం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ శాఖల (మిగతా 2లో)





# పల్లెల్లో తాగునీటి కష్టాలు..

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లోని చేతి పంపు స్థలాన్ని సైతం కొంతమంది అక్రమార్కులు కబ్జా చేశారు. బోరు పైపులను కూడా దొంగిలించుకెళ్లిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరు సర్వత్ర విమర్శలకు గురిచేస్తుంది. సుందరగిరి కేంద్రంగా చుట్టుపక్కల దాదాపు 10 గ్రామాలకు వందల సంఖ్యలో ప్రతిరోజు ప్రయాణిస్తున్న వారికి చేతి పంపులు దాహార్తి తీర్చడానికి ఎంతగానో దోహదపడతాయి. కానీ వాటి మరమ్మత్తులు చేయిం చడానికి అధికారులు ప్రజాప్రతినిధులు చోద్యం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇంటింటికి త్రాగునీరు అందిస్తామని నల్లాలు బిగించినప్పటికీ గ్రామంలోని ఏ ఒక్క ఇంటికి త్రాగునీరు అందించలేకపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామంలోని వార్డులలో ఉన్న చేతి పంపులు మరమ్మతులు చేయించి ప్రజల దాహార్తిని తీర్చాలని ప్రజలు కోరుతున్నారు

**మరమ్మత్తులకు నోచుకోని చేతి పంపులు..**



మూడో వార్డులో ఉన్న చేతి పంపు ఏళ్లు గడుస్తున్నా మరమ్మతులకు నోచుకోవడం లేదు. మాజీ సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్ నాలుగో వార్డ్ యాదవ వార్డులో దాదాపు రెండు లక్షల వ్యయంతో బోరు వేయించి సింగిల్ ఫేస్ మోటార్ బిగించిగా మూడు నెలల ముచ్చటగా రెండు నెలలకే పాడైపోయింది. నాణ్యతలేని మోటార్లను బిగించి గ్రామపం చాయతీ నిధులను పక్కదారి పట్టించారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో మంచినీటి కొరతను తీర్చాలని ప్రజలు వేడుకుంటున్నారు.

**దళితవాడలో మూడు బోర్లు ఉన్న తాగునీటి సమస్య తప్పదు..**



దళితవాడలో మూడు బోర్లు ఉన్నప్పటికీ తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సర్పంచ్ పదవీకాలం ముగియడంతో గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ లను ప్రభుత్వం నియమించగా ఆ అధికారి ఏనాడు హరిజన కాలనీకి సందర్శనకు రాలేదని కాలనీ బస్సులు అంటున్నారు. స్పెషల్ ఆఫీసర్ గా చిగురుమామిడి తహసిల్దార్ చార్జి తీసుకున్న రోజు గ్రామపంచాయతీ ఆఫీస్ కి రాగా ఇప్పటివరకు మళ్లీ గ్రామంలోని సమస్యల గురించి పట్టించు కోకపోవడంతో దళితవాడలలో గుక్కెడు నీళ్లకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. మిషన్ భగీరథ నీళ్లు మూడు రోజులకు 20 నిమిషాలు చొప్పున వస్తే నీళ్లు సరిపోవడం లేదు దీంతో నీటి కొరత తీవ్రతరమైంది. ఇప్పటికైనా పాడైపోయిన బోర్లను బాగు చేపిస్తే నీటి కరువు ఏర్పడదని దళిత కాలనీవాసులు కోరుకుంటున్నారు.

# కలెక్టరేట్ గార్డెనింగ్ నిర్వహణలో ఘరానా మోసం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల కలెక్టరేట్లోని గార్డెనింగ్ నిర్వహణలో ఘరానా మోసం జరుగుతుంది. ఎలాంటి ఒప్పందం కుదుర్చుకోకుండా కూలీలతో వెట్టి చాకిరి చేపిస్తున్నారు. 10 నెలలుగా కూలీలు జీతం లేకున్నా పని చేస్తూ ఎప్పటికైనా తమ శ్రమను అధికారులు గుర్తించకపోతారా అని ఆశగా ఎదురు చూస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు ఉండే ఐడివోసిలో కూలీలు పని చేస్తుంటే పని చేసే వారు ఎవరు, ఎవరి పర్యవేక్షణలో పని చేస్తున్నారు అని కనీసం ఆరా తీయకుండా ఉండటం అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ విషయం జగిత్యాలకు చెందిన ఓ ఆర్టీఐ కార్యకర్త తన ధరఖాస్తు ద్వారా బయట పెట్టాడు. జగిత్యాల సమీకృత కార్యాలయ భవన సముదాయంలో ఆహ్లాదకరమైన వాతావరణం కోసం భవన నిర్మాణ సమయంలోనే అప్పటి అధికారులు అందమైన మొక్కలు నాటి చూడడానికి ఉద్యానవనంలా తయారు చేశారు. ఈ ఉద్యానవన నిర్వహణ బాధ్యతలు ఓ ఏజెన్సీకి అప్పట్లో అప్పగించారు. ఏజెన్సీ నిర్వాహకుడు ఓ సంవత్సరం క్రితం వ్యక్తిగత కారణాలతో బాధ్యతల నుండి తప్పుకున్నాడు. అయితే ఇక్కడే అసలు కథ మొదలైంది. కరీంనగర్ కు చెందిన ఓ వ్యక్తి అధికారులతో ఎలాంటి ఒప్పందం కుదుర్చు



కోకుండానే గార్డెనింగ్ నిర్వహణ బాధ్యతలు తనకే కేటాయించారని నమ్మించి ఆరుగురు మహిళా కూలీలను నియమించాడు. అధికారులతో అధికారిక ఒప్పందం కుదుర్చుకోవడం కోసం అప్పటి పరిపాలన అధికారితో "మంతనాలు" జరిపినట్టు తెలిసింది. అయితే అప్పటి ఏవో ఆకస్మికంగా బదిలీ కావడంతో ఆ వ్యక్తికి ఇప్పటికీ ఎలాంటి ఒప్పందం కుదరలేదు. ఇది జరిగి సుమారు పది నెలలు గడుస్తున్న కూలీలు ఎలాంటి జీతాలు చెల్లించకుండానే పనుల్లో కూడా కొనసాగుతున్నారు. తమ జీతాల కోసం అధికారుల వద్దకు వెళ్తే కలెక్టరేట్లో అధికారిక ఒప్పందం కుదరలేదు కాబట్టి అధికారులు స్పందించకపోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. తమను నియమించిన గుత్తేదారును సంప్రదిస్తే ఎలాంటి ఒప్పందం లేకుండా ఎందుకు పనిచేస్తున్నారని బెదిరించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. కలెక్టరేట్లో గార్డెన్ నిర్వహణ కోసం ప్రతినెల రూపాయలు 50,000 వెచ్చిస్తున్నట్లు సమాచారం. అయితే గార్డెనింగ్ బాధ్యతలు మరో ఏజెన్సీకి కేటాయించడం కానీ ఉన్న కూలీలను యధావిధిగా కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం గానీ చేయకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కీలకంగా వ్యవహరిస్తున్న ఉద్యోగి**

కలెక్టరేట్ లో గార్డెనింగ్ నిర్వహణ బాధ్యతలు ఉన్నతాధికారుల కంటే ఎక్కువగా ఓ సీనియర్ సహాయకుని స్థాయి ఉద్యోగి నిర్వహించడం గమనార్హం. 10 నెలలుగా ఏజెన్సీకి కేటాయించకుండా తాత్సరం చేయడంలో ఆ ఉద్యోగి చక్రం తిప్పుతున్నట్టు తెలిసింది. అన్నింట్లో అతి "ముందు జాగ్రత్త" వహించే ఆ ఉద్యోగి గతంలో పని చేసిన చోట ఉన్నతాధికారికి తెలియకుండా ఓ భూమి పట్టా చేయడం కోసం రూ 4 లక్షలు తీసుకుని, విషయం బయటకు పొక్కడంతో అధికారి కాళ్లపై పడి బ్రతిమిలాడినట్టు స్థానికంగా ప్రచారం జరుగుతుంది. అలాంటి ఉద్యోగికి కీలక బాధ్యతలు అప్పగించడం వెనక ఆంతర్యం ఏమిటో అన్న గుసగుసలు వినిపిస్తు న్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గార్డెనింగ్ బాధ్యతలు చూస్తున్న కూలీలకు న్యాయం చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# భారతదేశ ప్రజలే నా కుటుంబం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నతాధికారులు తిలకించారు. పీఎం సూరజ్ పోర్టల్ ప్రారంభించిన అనంతరం వివిధ రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందిన వారితో ప్రధాని మాట్లాడారు. అంతకుముందు ముందు మీ కుటుంబ పరిస్థితి, పథకాల అమలుతో అభి వృద్ధి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రజలను ఉద్దేశించి ప్రసం గించారు. దేశంలో ఉన్న పేదలే తన కుటుంబ మని, వారి సంక్షేమమే ధ్యేయమన్నారు. అణగా రిన వర్గాల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం ముందుకెళుతు న్నదని పేర్కొన్నారు. ఒకే సంవత్సరంలో 30 కోట్ల మరుగుదొడ్లను నిర్మించి రికార్డు సృష్టించామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తుందని, పథకాలను సద్వినియం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. ఉజ్వల పథకం కింద 30 కోట్ల మందికి ఫ్రీ గ్యాస్ సిలిండర్లు అందిం చామని చెప్పారు. నాలుగు కోట్ల మందికి పీఎం ఆవాస్ యోజన కింద ఇండ్లు నిర్మించి ఇచ్చామని చెప్పారు. రాబోయే రోజుల్లో కూడా పేదల సంక్షే మానికి కట్టుబడి ఉంటామని ప్రధాని పేర్కొన్నారు.

**కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను పేద ప్రజలు సద్వినియం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సూచించారు. కలెక్టరేట్ ఆడిటో రియంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ మాట్లా డారు. అణగారిన వర్గాల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ పీఎం సూరజ్ పోర్టల్ ను ప్రారంభించారని పేర్కొన్నారు. పేదలను షాపు ఓనర్లుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్రం ముందుకు సాగుతున్నదని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, పేదల సంక్షేమమే ప్రధాని లక్ష్యమని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా అక్షరా స్యత వారోత్స వాల్లో భాగంగా వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహు మతులను ఎంపీ, జిల్లా కలెక్టర్ అందజే శారు. అదేవిధంగా పలు పథకాల కింద లబ్ధిదా రులకు చెక్కులు అందజేశారు. పారిశుధ్య కార్మి కులకు కిట్లను అందజేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సెంట్రల్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ డిప్యూటీ సెక్రటరీ విజయ్ కు మార్, టీజీఎం జీఎం డీ రమేశ్, ఎంబీసీ సీఈఓ అలోక్ కుమార్, యూబీఐ డీజీఎం అపర్ణ రెడ్డి, ఎల్డీఎం ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి సుజాత, సంక్షేమ అధికారి సరస్వతి, యూనిసెఫ్ ప్రాజెక్టు సమన్వయకర్త కిషన్ స్వామి, వివిధ శాఖల అధికారులు లబ్ధిదారులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేను పక్కా లోకల్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బండి సంజయ్ పక్కా లోకల్... నాకే మాట్లాడే హక్కుంది. పోటీ చేసే హక్కుంది...అపర మేధావి(వినోద్ కుమార్) వలస పక్షి... రాజకీయాల్లో బూతులకు కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ లోని మైత్రి హోటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ 10 ఏళ్ల పాలనలో రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ పెద్ద అవినీతిపరుడని, కేంద్ర మంత్రిగా ఉంటూ సహారా, ఈఎస్ఐ కుంభకోణాలకు పాల్పడ్డారని విమర్శించారు. అలాంటి వ్యక్తి నిజాయితీపరుడిగా, బూతులు మాట్లాడ లేదన్నట్లుగా చెప్పడం సిగ్గు చేటన్నారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ నిజాయితీపరుడని కేసీఆర్ సర్టిఫికెట్ ఇవ్వడం హాస్యాస్పదమన్నారు. హైదరాబాద్ లో రూ.500 కోట్ల విలువైన భూదాన భూములను స్వాధీనం చేసుకున్న నాయకుడు వినోద్ కుమార్ అని, దీనిపై మీడియాలో కథనాలు వస్తే కేసీఆర్ ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. స్మార్ట్ సిటీ నిధులను కేంద్రం మంజూరు చేస్తే వాటిని దారి మళ్లించిన చరిత్ర కేసీఆర్ దేనన్నారు. ఆనాడు నిధుల దారి మళ్లింపు వినోద్ ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో ఆ హామీల అమలుపై ఎందుకు చర్చించలేదని, వాటి అమలుకు నిధులెందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. రసమయి బాలకిషన్ తనపై చేసిన వ్యాఖ్యలపై స్పందించి తన స్థాయిని దిగజార్చుకోలేనని చెప్పిన బండి సంజయ్ రసమయి రాసలీలలు, ఇద్దరు భార్యలు, భూకబ్జాల వ్యవహారంపై తమ పార్టీ నేతలు మాట్లాడాతారని చెప్పారు. కేసీఆర్ ను తెలంగాణ సమాజం చీత్కరించినా బుద్ధిరాలేదు.. పచ్చి అబద్ధాలు, అభూతకల్పనలతో మళ్లీ ప్రజలను నమ్మించే యత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ కు అభ్యర్థులే కరువయ్యారు. ఆ పార్టీలోని నేతలంతా ఇతర పార్టీలవైపు చూస్తున్నారు... భద్రాచలంలోని 7 మండలాలను ఏపీలో విలీనానికి ఓకే చెప్పిందే కేసీఆర్. అష్టాల్ 7 మండలాలు పోతేపోనీ... తెలంగాణ వస్తుంది కదా అన్నదే కేసీఆర్. పాత అంశాలను తోడి సెంటిమెంట్ ను రెచ్చగొట్టేందుకు కేసీఆర్ కు కుట్ర చేస్తున్నారనీ అన్నారు.



# పీఎం సూరజ్ పోర్టల్ ప్రారంభం

**-లబ్ధిదారులకు రుణాలు పంపిణీ చేసిన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పీఎం సూరజ్ పోర్టల్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆన్లైన్ ద్వారా బుధవారం ప్రారంభించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లాలోని పలువురు లబ్ధిదారులు, వివిధ శాఖల అధికారులు, బ్యాంక్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి పలువురు లబ్ధిదారులతో ఆన్లైన్లో మాట్లాడారు. వారు తాము ఎంచుకున్న రంగంలో ఎదిగిన తీరును అడిగారు. పలువురిని అభినందించారు. అనంతరం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తన ఛాంబర్ లో పలువురు సఫాయి కార్మికులకు పీపీఈ, వ్యక్తిగత సంరక్షణ కిట్లు, రూ. ఐదు లక్షల విలువైన ఆరోగ్య బీమా పత్రాలను పంపిణీ చేశారు. అలాగే పలువురు లబ్ధిదారులకు బ్యాంకు రుణాల పత్రాలను అందజేశారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వినోద్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఈడీ మోహన్ రెడ్డి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావణ్య, ఎల్డిఎం మల్లికార్జునరావు, పలు బ్యాంకుల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ పట్నాల మహోత్సవంకు వినోద్ కుమార్ కు ఆహ్వానం

**సూర్య, చొప్పదండి**



మార్చి 17 వ తేదీ నుండి 20 తేదీ వరకు చొప్పదండి పట్టణంలో నిర్వ హించే శ్రీ రేణుకా ఎల్లమ్మ పట్నాల మహోత్సవానికి రావాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కుచొప్పదండి గౌడ సంఘం నాయ కులు ఆహ్వాన పత్రిక అందచేశారు. గౌడన్నలకు రేణుకా ఎల్లమ్మ తల్లి ఎంతో పవిత్ర మైనదని తెలిపారు. ప్రతి 5 సంవత్సరాకు ఒక సారి నిర్వహించే ఎల్లమ్మ పట్నాల మహోత్సవం చాలా ప్రతీష్టాత్మకం అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ గ్రంధాలయ సంస్థ చేర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి, జడ్పీటీసీ మాచర్య సౌజన్య-వినయ్, గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాళ్ళ గంగయ్య గౌడ్, ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, చేపూరి సత్యం, బోడిగే నందు గౌడ్, బోడిగే శ్రీనివాస్ గౌడ్, బత్తిని సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో అగిన దాణాపూర్ ఎక్స్ ప్రెస్

**- బిజెపి శ్రేణుల సంబరాలు**

**సూర్య జమ్మికుంట**

కరీంనగర్ జిల్లా ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న చిరకాల వాంఛ నెరవేరిందని , . సికింద్రాబాద్ – దాణాపూర్ ఎక్స్ ప్రెస్ రైలు (12791/92) జమ్మికుంటలో ఆగడం సంతోషకరమని , జమ్మికుంటలో రైలు హల్టింగ్ తో రైల్వే ప్రయాణికులకు ఎంతో మేలు జరగనుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. దాణాపూర్ ఎక్స్ ప్రెస్ బుధవారం జమ్మికుంట రైల్వే స్టేషన్లో హాల్టింగ్ కావడంతో బిజెపి శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు సికింద్రాబాద్ నుండి బయలుదేరే దాణాపూర్ ఎక్స్ ప్రెస్ ఖాజీపేట మీదుగా జమ్మికుంట చేరుకోనుందని, ఇక్కడి నుండి పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి,



సిర్పూర్ కాగజ్ నగర్, బల్లార్షా, చంద్రాపూర్, నాగపూర్ మీదుగా జబల్ పూర్, సాత్నా, వారణాసి(కాశీ), బక్సర్ మీదుగా 5 రాష్ట్రాలు ప్రయాణించి దాణపూర్. చేరుకుంటుందన్నారు . జమ్మికుంటతో కలిసి మొత్తం 30 స్టేషన్లలో ఈరైలుఆగుతుందన్నారు. . మహారాష్ట్రలోని నాగపూర్ తోపాటు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాశీ వెళ్లాలనుకునే ప్రయాణీకులకు, వర్తక వ్యాపారులకు, దాణాపూర్ ఎక్స్ ప్రెస్ ఎంతో ఉపయోగపడనుందని, ముఖ్యంగా రైల్వే ప్రయాణికుల విలువైన సమయం డబ్బు ఆదా అవుతాయన్నారు. రైల్వే హాల్టింగ్ కోసం కృషి చేసిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కు, రైలును ఆగడానికి చర్యలు తీసుకున్న రైల్వే అధికారులు , రైల్వే మంత్రి అశ్విన్ కుమార్, ప్రధాని మోదీకి బిజెపి పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధయక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటి రెడ్డి,నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతంరెడ్డి,పట్టణ అధ్యక్షుడు జీడీ మల్లేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్,తిరుపతి శ్రీనివాస్, సంపెల్లి సంపత్ రావు,సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,రామిడి ఆది రెడ్డి,గంగిశెట్టి రాజు, కోరే రవీందర్, పల్లపు రవి,పుల్లూరి ఈశ్వర్,అరెల్లి శ్రీనివాస్, ఠాగూర్ రాజేష్, కైలాసకోటి గణేష్, ఇటుకాల స్వరూప,గర్రపెల్లి నిరుప రాణి పాల్గొన్నారు.



## ఎస్సీ ఉప కులాల బాగోగులు ప్రభుత్వానికి పట్టవా...!?

**- ఎన్నికల ముందు ఒక మాట... తరువాత మరొక మాటన**

**- ఎస్సీ 57 ఉపకులాల పోరాట సమితి**

**సూర్య, హుజురాబాద్**

గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఎస్సీల లోని అన్ని వర్గాలకు న్యాయం చేస్తామని చెప్పినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీలలోని మాదిగ, మాల ఉపకులాల కార్పొరేషన్ లో ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఎస్సీ లోని 57 ఉపకులాల బాగోగులు పట్టవా....!? అని ఎస్సీ – 57 ఉపకులాల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి సిరిపాటి వేణు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని పోరాట సమితి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభయహస్తం మేనిఫెస్టోలో మూడు రిజర్వేషన్లు ప్రకటించిందని, నిన్న మంత్రివర్గ సమావేశంలో మాదిగ వర్గానికి ఒకటి, మాలల వర్గానికి ఒకటి ప్రకటించి ఎలక్షన్ కు ముందు మూడు ప్రకటించి మంగళవారం కేవలం రెండు కార్పోరేషన్లు ప్రకటించడం సరికాదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 22 లక్షల జనాభా కలిగి ఉన్న ఎస్సీ 57 ఉపకులాలకు పోరాట సమితి జాతీయ అధ్యక్షుడైన బైరి వెంకటేశం ను ఉపకులాల కార్పొరేషన్ కు చైర్మన్ గా నియమించాలని డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఒక మాట, ఎలక్షన్ తర్వాత ఒక మాట మాట్లాడితే సహించేది లేదన్నారు. ఉప కులాలను మాల, మాదిగల కింద తోసేయడాన్ని వేణు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ వెంటనే తమ తప్పుడు నిర్ణయాన్ని మార్చుకొని ఉప కులాలకు ప్రత్యేక కార్పోరేషన్ ను ప్రకటించని యెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఉప కులాల తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన అన్నారు. అదే విధంగా హుజురాబాద్ నియోజకవర్గంలో ఎస్సీ 57 ఉపకులాల వారి కుటుంబాల సంఖ్య దాదాపు 6వేలకు పైగా ఉందని, హుజురాబాద్ నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు దాదాపుగా 3500 ప్రకటించగా దానిలో ఎస్సీ ఉపకులాల వారికి 1500 ఇండ్లు కేటాయించాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ – 57 ఉపకులాల పోరాట సమితి రాష్ట్ర నాయకులు గడ్డం సమ్మయ్య, డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి లింగయ్య, నాయకులు చింతల అంజి, వానరాశి జాన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో బుధ వారం పదవ తరగతి పిల్లలకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు రెడ్డి సంక్షేమ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు రూపిరెడ్డి గోవర్ధన్ రెడ్డి అందజేశారు. పట్టుదలతో, క్రమశి క్షణతో కష్టపడి మంచి ఫలితాలు సాధించి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆయన కోరారు. మా పిల్లలు సైతం కష్టపడి ఉన్నత చదువులు చదివి గొప్ప ఉద్యోగాలు చేస్తున్నారని, మునుముందు పాఠశాలకు, విద్యార్థులకు విద్యా పరంగా మా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రూపిరెడ్డి రాజిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు మాధవరావు శర్మ తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపుల సంబరాలు

**సూర్య జమ్మికుంట**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మున్నూరు కాపు రాష్ట్ర కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో మున్నూరు కాపుల కల నెరవేరిందని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పొనగంటి మల్లయ్య అన్నారు. బుధవారం జమ్మి కుంట మోత్కులగూడెం చౌరస్తాలో మున్నూరు కాపు జర్నలిస్టుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ బూసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాణాసంచాలు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి, సంబరాలు చేసుకున్నారు. అనంతరం పొన్నగంటి మల్లయ్య, సింగిల్ విండో అధ్యక్షులు పొన్నగంటి సంపత్, మున్నూరు కాపు జిల్లా నాయకులు ఆకుల రాజేందర్ లు మాట్లాడారు. గత 20 సంవత్సరాల నుండి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు పోరాటాలు, ఆందోళనలు, పాదయాత్రలు, వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటికీ ఆ కల నెరవేరడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్పొరేషన్ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి, పోరాటం చేసిన రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్యకు, మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ కు, సహ కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొనగంటి విజయలక్ష్మి, పొనగంటి సారంగం నాయకులు పొనగంటి రవి కుమార్, ఆకుల నారాయణ, పొనగంటి శ్రీధర్, సతీష్, ఏబూసి ఓదెలు, రంజిత్, సంపత్, విష్ణు, మేడిపల్లి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి ఆర్యవైశ్యుల పాలాభిషేకం

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు ఆర్యవైశ్యులు ఎన్నో సంవత్సరాలుగా ఆర్యవైశ్య కార్పొరేషన్ డిమాండ్ చేస్తుండగా మంగళవారం ముఖ్యమంత్రి మంత్రివర్గ సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు గురించి స్పష్టమైన హామీ ఇచ్చిన సందర్భంగా జమ్మికుంట ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చందా రాజు జమ్మికుంట ఆర్యవైశ్య మహాసభ పట్టణాధ్యక్షుడు కె ఆర్ వి నరసయ్య లు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఆర్యవైశ్యుల అభివృద్ధికి వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు చేసిన పోరాటం ఫలితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతి తెలియజేయడంతో ఆర్యవైశ్యుల్లో ఉన్నటువంటి పేద ఆర్యవైశ్యులకు ఎంతో ప్రయోజనంగా ఉంటుందని వారి అభివృద్ధికి కార్పొరేషన్ ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ రైస్ మిల్లర్ అధ్యక్షుడు బచ్చు భాస్కర్ ఆర్యవైశ్య మహాసభ మండల మాజీ అధ్యక్షుడు గుండా తిరుపతి ఆర్యవైశ్య మహాసభ పట్టణ మాజీ అధ్యక్షులు అయిత మహేష్ సభ్యులు గందే ప్రవీణ్ కుమార్, వ్యాంసాని రమేష్, మంచాల రాంబాబు, దొడ్డ శ్యామ్, ఆకుల నరేష్, గంప సురేందర్, చిట్టుమల్ల శ్రీమన్నారాయున, రామిని మనోహర్, ఆకినపల్లి మురళి, అయితు రమేష్, కాసమ్ దాసు, మంచాల సత్యనారాయణ, మద్ది సదానందం, అయిత రమేష్ పాల్గొన్నారు

## పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం

**- పరీక్ష ప్యాడ్ లను అందజేసిన మాజీ పాఠశాల చైర్ పర్సన్**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మామిడాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమా వేశ ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎంపిటిసి మూల రజిత – పుల్లారెడ్డి, పాఠశాల ప్రధ్యానోపాధ్యా యు రాలు సుద్దాల శోభారాణీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, సత్ప్రవర్తనతో పెరిగి కుటుంబానికి, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని, పట్టుదలతో చదివి, భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అందుకోవాలని, రాబోయే తరానికి ఆదర్శంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుకు పాఠశాల మాజీ విద్యా కమీటీ చైర్ పర్సన్ గట్టు లక్ష్మి – రాజేందర్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల వితరణ చేశారు. పాఠశాలకు అందంగా వెల్లే వేయించిన దాత శ్రీరామోజు చంద్రమౌళిని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. సమావేశ అనంతర విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ మాజీ చైర్ పర్సన్ గట్టు లక్ష్మి రాజేందర్, ఉపాధ్యాయులు సరితా రాణి, రాజేశ్వరరావు, సురేందర్, సరోజన, సంగీత, సుజాత, రాము, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్యామల, తిరుపతి రెడ్డి, సిఆర్పి సంపత్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామలక్ష్మణ విగ్రహాల బహుకరణ

**సూర్య, వీణవంక:**



వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో ఇటీవల నిర్మించిన అభయాంజనేయ స్వామి వార్షికోత్సవంలో భాగంగా ఈనెల జరిగే బ్రహ్మోత్సవాలకు సీతారామ కళ్యాణ జరుపుకొనుటకు గ్రామ ప్రజలు నిశ్చయించుకున్నారు. అందులో భాగంగా విగ్రహ దాతలుగా వల్భాపూర్ గ్రామానికి చెందిన ఈద ప్రేమ్ సాగర్ రెడ్డి శైలజ దంపతులు సీతారామ లక్ష్మణ విగ్రహాలను కొని అందజేశారు. అందుకు గాను సుమారు లక్ష రూపాయల ఖర్చు జరిగిందని ప్రేమ్ సాగర్ రెడ్డి తెలిపారు. గ్రామ ప్రజలు అడగడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, తనకు ఎంతో సంతోషంగా ఉందని, స్వామి వారి కృపకు పాత్రుని అవుతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎక్కటి రఘుపాల్ రెడ్డి, నలుబాల బిక్షపతి, నాంపల్లి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటు పై హర్షం

**సూర్య, చొప్పదండి**



మొదటిసారిగా పద్మశాలిల అభివృద్ధికై పద్మశాలి కార్పో రేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి చొప్పదండి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ రమేష్ హర్షం వ్యక్తం చేస్తు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. గత ప్రభుత్వం మా ఓట్లు దండుకున్నారు కానీ మమ్ములను మా కులాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 90 రోజుల్లోనే పద్మశాలీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి మా జీవితాల్లో వెలుగులు నింపడం కోసం,పద్మశాలిలు ఎదుగుదల కోసం,ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు జీవితాంతం రుణపడి ఉంటామని పద్మశాలి కుటుంబ సభ్యులందరికీ తరపున కృతజ్ఞతలు తెలియజేసారు.

## విద్యుత్ సిబ్బంది స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామంలో విద్యుత్ సిబ్బంది స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ పంతంగి ప్రభాకర్ గౌడ్ విద్యుత్ శాఖ సూపరిండెంట్ కు వినతి పత్రం సమర్పించారు.విద్యుత్ సిబ్బంది స్థానికంగా లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో కరెంటు పోయి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పరీక్షలు ఉన్నందున ఈనెల 12 న రాత్రి 11 గంటలకు కరెంటు పోతే 11.45 గంటల వరకు సిబ్బంది రాలేదు, కరెంటు రాలేదని విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారని తెలిపారు. ఉన్నతధికారులు తక్షణమే స్పందించి గ్రామంలో లైన్ ఇన్స్పెక్టర్, లైన్ మెన్, జె ఎల్ ఎం ఉండే విదంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కార్పొరేషన్ల ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయం

## -మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

**సూర్య జగిత్యాల**

కార్పొరేషన్ల ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయం అని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. కార్పొరేషన్ల ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి బాణసంచా కాల్చారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల వ్యవధిలోనే ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న 16 కులాల కార్పొరేషన్ల ఏర్పాటుతో వివిధ కులాల ఐక్యత పోరాటం ఫలించిందని కార్పోరేషన్లు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పద్మశాలి కులస్తులు అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందన్నారు. పద్మశాలి



కార్పొరేషన్ ఏర్పాటుకు అనుకూలంగా నిర్ణయించిందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు బాసటగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్లు కోసం అనేక ఆందోళన చేసిన స్పందించలేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని, గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలు 3 నేలల్లో అమల్లోకి తెచ్చారన్నారు. 16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆయా కులాల వారందరికీ చేయూత దొరుకుతుందన్నారు. కుల మత భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యం దక్కాలనే సదుద్దేశంతో తీసుకున్న నిర్ణయన్ని తెలంగాణ సమాజం స్వాగతిస్తుందన్నారు. పద్మశాలి కులస్తుల చిరకాల స్వప్నమైన పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ప్రభుత్వానికి రుణపడి పద్మశాలి నాయకులు అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, వేములవాడ దేవాలయం ట్రస్టు సభ్యులు అనుమల్ల చంద్రం, మానపురి మహేష్, సిరిపురం మహేందర్, సిరిపురం నిరంజన్, అలుస దయాకర్, అడువాల శ్రీనివాస్, గాజుల అరవింద్, పోతు సత్యనారాయణ, చక్రపాణి, మ్యాన రమేష్, కటుకం శేఖర్, ఎలిగేటి శంకర్ , అడెపు రాజేష్, నగేష్, ఎలుగందుల రవి, వాసం శంకర్, సింగం భాస్కర్, అడెపు సత్యం విక్రమ్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుతో పేద రెడ్డిలకు న్యాయం

**సూర్య జగిత్యాల**



గత కొన్నేళ్లుగా రెడ్డిల హక్కుల సాధనకోసం వివిధ రూపాల్లో శాంతియుతంగా ఉద్యమాలు చేసినా ఫలితంగా ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే "రెడ్డి కార్పొరేషన్" ఏర్పాటు చేయడం అభినందనీయమని ,దీంతో పేద రెడ్డిలకు న్యాయం జరుగుతుందని రెడ్డి జేఏసీ జగిత్యాల జిల్లా చైర్మన్ ఎన్నం కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం జగిత్యాల లో కిషన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ 2017 లో హైదరాబాద్ లో నిర్వహించిన రెడ్ల మహా గర్జన బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 3 నెలల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం పేద రెడ్డిల్లో సంతోషం వ్యక్తమవుతోందన్నారు.రెడ్డిలో చాలా మంది పెదలున్నారని కార్పొరేషన్ ఏర్పాటు వల్ల ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించడం మూలంగా వారికి ఆర్థిక ఊరట లభిస్తుందన్నారు. పెన్షన్లు, వ్యాపారాలకు రుణాలు,విద్యార్థుల ఉన్నత చదువులకు విదేశీ విధ్యానిది పథకం, తదితర సంక్షేమ ఫలాలు పేద రెడ్లకు అందుతాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొన్నానని అలాగే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు కోసం హుస్నాబాద్ నుండి సిద్దిపేట కు చెపట్టిన 3 రోజుల పాదయాత్రలో తాను పాల్గొన్నానని కిషన్ రెడ్డి తెలిపారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు కు సహకరించిన మంత్రి వర్గం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు తెలంగాణ రెడ్డి సమాజం పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.సమావేశంలో రెడ్డి ప్రతినిధులు వేముల కేశవరెడ్డి, యాళ్ల భాస్కర్ రెడ్డి, గొట్టికుక్కుల దశరథ రెడ్డి,యాళ్ల భరత్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మోహన్ రెడ్డి,నవీన్ రెడ్డి, మల్లారెడ్డి, కృష్ణారెడ్డి,అంజిరెడ్డి, మురళీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మంజుల, రజిత, మాధురి, లక్ష్మీ, పద్మ, భాగ్యరెడ్డి, అరుణ, సంగీత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

**సూర్య ఇబ్రహీంపట్నం**

మండలంలోని వేములకుర్తి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంలో భాగంగా జీరో బిల్లు కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం ప్రభుత్వం కల్పిస్తుందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన వారికి సాంకేతిక లోపంతో జీరో బిల్లు రాకపోతే తమ దృష్టికి తీసుకువస్తే సంబదిత అదికారుల తో మాట్లాడి జిరో బిల్లు వర్తించేల చుస్తామని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విధ్యుత్ లైన్ మెన్ కోళిపాక రాజు,మీటర్ రిడింగ్ సిబ్బంది కిషోర్, కాంగ్రెస్ పార్టీ మండల సేవదల్ అధ్యక్షుడు నాంపెల్లి వెంకటాద్రి, నాయకులు గుమ్మల రమేష్, బుర్రి ముత్యం, గుమ్మల నరేష్,బస సోమన్న,తరి రామనుజం,మాట్ల రవితేజ తదితరులు పాల్గొన్నారు.





## బీసీ,ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ల ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయం.

### - రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య జగిత్యాల టౌన్**

బీసీ ,ఎస్సీ,ఎస్టీ వర్గాల కులవృత్తుల కు ఆర్థికంగా అండగా నిలవడం కోసం 16 కార్పొరేషన్లు,ఈ బీసీ లకోసం ప్రత్యేక సంక్షేమ బోర్డ్,ఆర్య వైశ్య కార్పొరేషన్,రెడ్డి కార్పొరేషన్,మాదిగ ఉప కులాల ప్రత్యేక కార్పొరేషన్ తో పాటు మూడు ప్రత్యేక కొమురం భీం ఆదివాసీ ,సంత్ సేవాలాల్ లంబాడీ, ఏకలవ్య కార్పొరేషన్లు ఏర్పాటుకు నిర్ణయం తీసు కోవడం ఆవర్గాలకు ఆర్థికంగా నిలవడమే నని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీత,శ్రీధర్ బాబు,ప్రభుత్వ విప్ లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అది శ్రీనివాస్ ,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ల చిత్ర పటాలకు టీ బీసీ జేఏసీ జగిత్యాలజిల్లా శాఖ ప్రతినిధులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు నుంచి 10 ఏళ్లుగా ఆయా వర్గాలు పోరాటాలు చేసినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోక పోవడం జరిగిందన్నారు.ఆయా వర్గాలకు సముచిత న్యాయం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్, మున్నూరు కాపు, యాదవ, పద్మశాలి పెరిక, లింగాయత్ ,మేర ,గంగపుత్ర కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం చారిత్రాత్మక నిర్ణయం అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి విజయ్, ఉపాధ్యక్షులు సింగం భాస్కర్, ఆకునూరి శంకరయ్య,జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కొండ లక్ష్మణ్, ములస్తం శివ ప్రసాద్, మున్నూరు కాపు సంఘ మహిళా కార్యదర్శి గంగం జలజ,నాయకులు మనోహర్ పటేల్,రాచర్ల కృష్ణ, జిల్లా,డివిజన్,మండలాల టీ బీసీ జేఏసి ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంతర్ విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీలకు రామకృష్ణ విద్యార్థిఎంపిక

**సూర్య- కోరుట్ల**



హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో త్వరలో జరగనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్ లో శాతవాహన యూనివర్సిటీ తరపున పోటీలలో పాల్గొనడానికి స్థానిక రామకృష్ణ డిగ్రీ , పీజీ కళాశాలలో బీకాం రెండవ సెమిస్టర్ చదువుతున్న నిమ్మల కళ్యాణ్ ఎంపికయ్యాడు. ఇటీవల కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో జరిగిన క్రికెట్ పోటీల్లో రాణించాడు. ఈ సందర్భంగా కళ్యాణ్ ను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్లు గాడి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ ,ఫిజికల్ డైరెక్టర్ దయాత్రి శ్రీనివాస్, అధ్యాపక బృందం అభినందించారు.






## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య,కోరుట్ల టౌన్.**

ఆర్యవైశ్యులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటుకు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కోరుట్ల పట్టణ,మండల ఆర్యవైశ్యులు పాలాభిషేకం చేశారు. సంఘ నాయకులు అల్లాడి శ్రీనివాస్ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వైశ్య కార్పోరేషన్ ప్రకటించడం పట్ల ఎంతో మంది వైశ్యులకు లబ్ధి చేకురుతుంధని,ఈ విషయ ప్రతి ఆర్య వైశ్యుడు హర్షించ దగిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమములో 9వ వార్డు ఇంచార్జ్ వీరవత్తిని దశరథం, లింగరాజు, పడిగెల శ్రీనివాస్,నూనె నవీన్, చిటిమెల్లి రంజిత్, బూసం సతీష్, గుడిసె శ్రీనివాస్, కొత్త వాసు యువజన నాయకులు గ్యాధే సాయి, వాసవి క్లబ్ సభ్యులు నేతి శ్రీకాంత్, రేగొండ మహేష్, గుడిసె కోటేష్,చింత సాయిరాం, తధితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న మహిళా కండక్టర్

### ప్రయాణికురాలు పోగొట్టుకున్న బంగారాన్ని తిరిగి అప్పగింత

**సూర్య జగిత్యాల**



జగిత్యాల డిపోకు చెందిన మహిళా కండక్టర్ షబానా బేగం తాను విధులు నిర్వహించిన బస్సులో ఓ ప్రయాణి కురాలు పోగొట్టుకున్న బంగారాన్ని తిరిగి అప్పగించి తన నిజాయితీ చాటు కున్నారు. జగిత్యాల డిపోకు చెందిన రాయికల్ - ఇటిక్యాల బస్సులో బుధ వారం ప్రయాణిస్తున్న బిట్ల లక్ష్మి తన తులం నర బంగారు పుస్తెలతాడును బస్సులో పోగొట్టుకున్నారు. అట్టి పుస్తేలతాడు షబానా బేగంకు దొరుకగా బస్ డిపోలో డిపో మేనేజర్ సునీత ద్వారా ప్రయాణికురాలికి అందించగా ఆమె కండక్టర్ కు కృతజ్ఞతలు తెలిపింది.



## సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం

**సూర్య- కోరుట్ల**

రాష్ట్ర ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుచేసిన సందర్భంగా కోరుట్ల పట్టణ ములోని కార్గిల్ చౌరస్తా వద్ద బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి వైశ్య సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం సంఘ సభ్యులు మాట్లాడుతూ వైశ్యుల లో కూడా నిరుపేద కుటుంబాలు ఉన్నాయని వారిని గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని, గత ప్రభుత్వానికి ఎన్నోసార్లు విన్నవించిన పట్టించుకోలేదని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక పేద ,మధ్య తరగతుల వారికోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాడి శ్రీనివాస్ ,చిటిమెల్ల రంజిత్, కంటాల భాస్కర్ ,కోటగిరి ప్రసాద్ ,పొద్దుటూరు జలంధర్, భూసం సతీష్ ,పడిగెల శ్రీనివాస్, నీలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు పై హర్షం..

**-బాణా సంచా పేల్చి సంబురాలు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు ను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింత పండు మహేందర్ అధ్వర్యంలో పెద్దపల్లి తో పాటు జిల్లా మున్నూరుకాపు నాయ కులు యువకులు బాణా సంచ కాల్చి పెద్ద ఎత్తున సంబ రాలు నిర్వహించారు. మున్నూరు కాపుల కలను నెరవేర్చిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే మున్నూరు కాపు నాయకులు ఆది శ్రీనివాస్ లకు మున్నూరు కాపుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునురుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఇమ్మడిశెట్టి మోహన్ పటేల్. పుదరి కిషన్ పటేల్, దాసరి రాజేశం చింతపండు స్వామి గు ంటుకు సత్తయ్య మల్కా శంకరయ్య , గోస్కుల రాజేశం, గుంటూరు రమేష్ తోట రమేష్ , చింతపండు శ్రీనివాస్, వినీత్, సంతోష్, మల్క మధు మల్కా అనిల్ సందీప్ సోమశెట్టి సాగర్ మంద మల్లేష్ వినయ్ హరీష్ సాయి భారీ మొత్తంలో మున్నూరు కాపు నాయకులు పాల్గొన్నారు.





## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.

**- కార్పొరేషన్ ఏర్పాటుపై వైశ్యుల సంబరాలు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైశ్యుల కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలు పుతూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వైశ్యులు కుటుంబ సమే తంగా సీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి కూడా వైశ్యుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని అది ఒక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే సాధ్యమైందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల వైశ్య సంఘం నాయకులు యాంసాని రాఘవులు, కొల్లేటి అశోక్, ఇమ్మడి శ్రీనివాస్, రావి సదానందం, దేశ్ ఈశ్వర్, తంగేళ్లపల్లి ప్రకాష్ ,గుల్బం మునీందర్, పురం రాజు, తంగెళ్లపల్లి ప్రవీణ్, పురం చంద్రయ్య, కొమురవెల్లి కిరణ్, గుల్బం వేణు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు హంగామా.

**-విద్యార్థులకు కుట్టు మిషన్లు, పరీక్ష సామాగ్రి అందజేత.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ, గంగారం, వెన్నంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బుధవారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయులు పలువురు నాయకులు సూచించారు. వెన్నంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఆర్ఎంపీ వైద్యులు ఎంబాడీ తిరుపతి. సాఫ్ట్ వేర్ రావినేని నవీన్ విద్యార్థులకు సొంత ఖర్చులతో కొనుగోలు చేసి రెండు కుట్టు మిషన్ లను అందజేశారు. పందిళ్ళ పదవ తరగతి పాఠశాల విద్యా ర్థులకు ఎస్ వెంకటరమణ, ఆర్ శ్రీలత లు పరీక్షా ప్యాడ్లతో పాటు పెన్నులు కావలసిన సామాగ్రిని అందజ ేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యా యులు, ఉపాధ్యాయులు, ఆయా పార్టీల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెస్ట్ సర్వీస్ సొసైటీ అవార్డుకు ఎంపికైన వెంకటస్వామి

**సూర్య పెద్దపల్లి**



బెస్ట్ సర్వీస్ సొసైటీ అవార్డుకు లిటరసీ అవేర్నెస్ జిల్లా కో ఆర్డి నేటర్ ఇంజం వెంకట స్వామి ఎంపిక అయ్యారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు అంద ుకున్నారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వారిని గుర్తించి అవార్డులకు ఎంపిక చేశారు. జాతీయ అవార్డుకు ఎంపికకావడం పట్ల పలువురు వెంకటస్వామికి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో వెంకటస్వామి ప్రజలకు మెరుగైన సేవలందించాలని రాధాకృష్ణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతం, తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన డిపివో...

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నర్సరీ , పారిశుద్ధ్య పనులు, డంపింగ్ యార్డ్ లను జిల్లా పంచాయతీ అధికారి లత పరిశీలించారు. ఈ సందర్భంగా డిపివో మాట్లాడుతూ పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి పనులు పూర్తి చేయాలని అన్నారు. ట్రాక్టర్ల ద్వారా తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని అన్నారు. వేసవి దృష్ట్యా నర్సరీ లో మొక్కలు బతికించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకో వాలన్నారు. ప్రతిరోజు మొక్కలకు నీరు అందించాలని అన్నారు. డిపివో వెంట ఎంపీ ఓ సుదర్శన్ ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ లు ఉన్నారు.

## జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి పని కల్పించాలి

**- డి ఆర్ డి ఓ రవీందర్ రాథోడ్**

**సూర్య -పెద్దపెల్లి రూరల్**

జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉపాధి హామీలో పని కల్పించాలని డిఆర్డిఓ రవీందర్ రాథోడ్ అన్నారు. మండలంలోని కాసులపల్లి, గోపాయపల్లి గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్డీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పించాలని అన్నారు. కెనాల్ లు, కాలువలలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగి ంచి, పూడిక మట్టిని తీయించాలని అన్నారు. వేసవికాలం దృష్ట్యా పంచా యతీ నుండి మంచినీటి వసతి, ఇతర సౌకర్యాలు కల్పించాలని సూచించారు . ఆయన వెంట ఏ పి డి సత్యనారాయణ, ఏపీ ఓ రమేష్ బాబు, జె ఈ రాజయ్య, టి ఏ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు రవీందర్ రెడ్డి, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## గాయత్రి కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం మూడవరోజు మండలం లోని మారేడుగొండ కొనసాగుతుంది. వి ద్యార్థులు గ్రామ సర్వే నిర్వహిం చారు . ఈ శిబిరం కు హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.మధుసూదన్, డిపి పిఎం కే ప్రభాకర్ లు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎర్లీ టు బెడ్ ఎర్లీ టు రైస్, సీజ నల్ ఫుడ్స్ తినాలని, ఉదయం లేవగానే ఒక గ్రుడ్డు మరియు ఆరెంజ్ జ్యూస్ తాగాలని హెల్త్ టిప్స్ చెప్పారు. వారానికి మించి దగ్గు, జ్వరం, ఆకలి లేక పోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం మొదలగునవి టిబి లక్షణాలు అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్ .ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏం.ఏ. సమద్, ఉద్యపాకురాలు ఆమని మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటరీస్ పాల్గొన్నారు.

# అనుమతి లేని దుకాణాల్లో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

**- ఎక్సైజ్ సీఐ శిరీష**

**సూర్య -పెద్దపెల్లి రూరల్:**

గ్రామాల్లో అనుమతులు లేకుండా దుకాణాల్లో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ శిరీష హెచ్చరించారు. మండలంలోని గోపయ్యపల్లి గ్రామంలో ఓ బెల్ట్ షాప్ లో మద్యం విక్రయిస్తుండగా 1200 విలువగల మద్యం బాటిళ్లు ఎక్సైజ్ ఎస్సై సరిత పట్టుకున్నారు . ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ మాట్లాడుతూ బెల్టు షాపుల్లో మద్యం అమ్మ రాదని, అక్రమంగా మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని అన్నారు . గ్రామాల్లో ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.




## పడేసిన రాజీవ్ గాంధీ విగ్రహం !

**సూర్య-పెద్దపల్లి రూరల్**



భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశ ప్రజలకు ఎన్నో సేవలు చేసి ప్రజల గుండెల్లో నిలిచినా నాయకుడు, కానీ పెద్దపల్లి జిల్లా కేంద్రం మున్సిపల్ కార్యాలయంలో మాత్రం అతని విగ్ర హాన్ని పక్కకు పడేసారు. రోజు అధి కారులు డ్యూటీ కి వస్తున్న వారికి రాజీవ్ గాంధీ విగ్రహం పక్కకు పడి ఉండటం గమనించడం లేదా. నిత్యం ప్రజలు వందల మంది ఆఫీసు కు వస్తుంటారు. ఆ విగ్రహాన్ని చూసిన పలువురు ఇదేమీ కర్మ అంటు ముక్కున వేలేసుకుంటున్నారు.

## శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి గ్రామం నుండి అడవి శ్రీరాంపూర్ మీదుగా ఓడేడు వరకు పదిహేను కిలోమీటర్ల రోడ్డు సిఆర్ఐ ఎఫ్ నిధులతోని మంజూరు చేసిన ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి నాగిని జగన్ మోహన్ రావు, ముత్తారం మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మంత్రి శ్రీధర్ బాబు అని, మంథని నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేస్తూ రాష్ట్రంలోనే మంథని నియోజక వర్గాన్ని ఉన్నత స్థానంలో ఉంచడానికి కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దొడ్డ గీతారాణి, మాజీ సర్పంచులు తూటి రజిత రఫీ, రాపెల్లి రామన్న, కాంగ్రెస్ నాయకులు బొల్నేని బుచ్చం రావు, గుడి కొండాల్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాజీద్ పాషా, లక్కం ప్రభాకర్, దాసరి చంద్రమౌళి తీగల సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శుక్రవారంపల్లి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంజూరు చేసిన పలు సిసి రోడ్లను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు బగ్గని మొగిలి, సీనియర్ నాయకులు ఆర్సం రవీందర్, దుండ్ర మధుకర్ కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

డీఎస్సీలో భాగంగా ఎస్జీటీ ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు, స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో అందించే ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులను మార్చి 22 వరకు సమర్పించాలని కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ రవికుమార్ బుధవారం తెలిపారు. ఉమ్మడి కరీంనగర్, జగిత్యాల,పెద్దపల్లి జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ అభ్యర్థులు మార్చి 14 నుంచి మార్చి 22 వరకు www.tsbcstudycircle.cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5 లక్షలలోపు ఉండాలని, రిజర్వేషన్, ఇంటర్, డైట్, టెట్ లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, ఇతర వివరాలకు ఫోన్ నంబర్ 0878-2268686 నందు సంప్రదించాలని డాక్టర్ రవికుమార్ పేర్కొన్నారు.

# కుమ్మర వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు**

**సూర్య, హుజురాబాద్**

సమాజంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుమ్మర వృత్తిదారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో గల మొల్లమాంబ విగ్రహం వద్ద ఆమె 584వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పలువురు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రామాయణంను రచించిన తొలి కవియిత్రిగా పేరుపొందిన రచయిత్రి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుమ్మరులకు కుమ్మర ఫెడరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి మండలానికి ఎకరం భూమి కుమ్మర సొసైటీలకు కేటాయించి కుమ్మర



వృత్తిని కాపాడాలని అన్నారు. ఆతుకూరి మొల్ల జీవిత కాలం గురించి భిన్నాభిప్రాయాలున్నప్పటికి శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన కవులలో ఒకరని కూడా నమ్ముతారని అన్నారు. తన పద్యంలో పేర్కొనిన కారణంగా ఆమె రాయలవారి సమయానికి చెందిన కవయిత్రిగా కొందరు భావిస్తున్నారని అన్నారు. ఆమె రచనలను, దేశ భక్తిని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గందే రాధిక, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్ మక్కపల్లి కుమార్ యాదవ్, ప్రజాప్రతినిధి కుమ్మరి సంఘం నియోజకవర్గ ఇంచార్జీ నాంపల్లి ప్రభాకర్, కుమ్మరి సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఇజ్జగిరి కుమార్, ప్రజాప్రతినిధి కుమ్మరి సంఘం పట్టణ అధ్యక్షులు మోతె రవి, కమలాపూర్ మండల అధ్యక్షులు సముద్రాల సదానందం, పట్టణ కోశాధికారి మోతే రాజు, చెల్పూర్ శ్రీనివాస్, నాంపల్లి రాజు, మోతె తిరుపతి, ఇజ్జిగిరి చంద్రమౌళి, ఇజ్జిగిరి దేవేందర్, దుంపేటి రమేష్, కందికొండ తిరుపతి, మోతె మొగిళి, మోతె రాజయ్య, ఇజ్జిగిరి శ్రీను, సంపంగి రాజేందర్, బత్తుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య శంకరపట్నం**



మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ఎల్ ఎం డీ కాలనీ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్) లో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 16 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసినట్లు శంకరపట్నం తాసిల్దార్ అనుపమ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం రెవెన్యూ ఇన్ స్పెక్టర్ అరుణ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు

**సూర్య, హుజురాబాద్**

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిసాయి. హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కాకతీయ జూనియర్ కళాశాల, కేసీ క్యాంపు లోని మైనార్టీ గురుకుల కళాశాల ను పరీక్ష కేంద్రాలుగా కేటాయించారు. ప్రతిరోజు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పరీక్షలు నిర్వహించినట్లు పరీక్ష కేంద్రాల సిఎస్ లు నిర్మల, వేణుమాధవ్, కుమార స్వామి లు తెలిపారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు చర్యలు తీసుకున్నారు.

## అగ్గిమల్లలో పోషణ పక్షం

**సూర్య గొల్లపల్లి**



మండలంలోని అగ్గిమల్ల అంగన్వాడీ కేంద్రాలలో సూపర్వైజర్ ఆధ్వర్యంలో బుధవారం పోషణ పక్షం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తలులకు పోషకాహారం, ఆరోగ్యము, పరిసరాల పరిశుభ్రత, పూర్వ ప్రాథమిక విద్య, రక్తహీనత, చిరుధాన్యాలు, తల్లిపాల ప్రాముఖ్యత రెండు సంవత్సరాల వరకు కేవలం తల్లిపాలు బాల్యారంభ దశ స్వదేశీ బొమ్మలు ప్రోత్సహిస్తూ పిల్లల తల్లిదండ్రులకు ఆట ప్రదర్శన కార్యక్రమం ద్వారా తల్లులకు అవగాహన కల్పించారు. ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి తక్కువ ధరలో ఎక్కువ పోషక విలువలు ఉండే ఆహార పదార్థాలు ప్రత్యక్షంగా చూపించి రాగులు సజ్జలు, అరికెలు, పల్లీలు, బెల్లం, చిరుధాన్యాలు, గింజ ధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, మునగాకు మునగ కాయలు తల్లులకు అందులో ఉండే పోషక విలువల గురించి అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాలలో తప్పనిసరిగా ఇంటిలో పెరటి తోటల పెంపకం పెంచవలనని పరిసరాల పరిశుభ్రత , గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన ఆహార పద్ధతులు, ఆహార నియమాలపై రక్తహీనత ఐఫ్ ఏ రోజు ఆహారంలో ఆకుకూరలు కూరగాయలు పండ్లు, పాలు తీసుకొన వలనని చిరుధాన్యాలు రోజు ఆహారంలో తప్పకుండా వాడవలెనని బరువులు ఎత్తు జబ్బ చుట్టుకొలత పై అవగాహన కలిగించి తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు అన్న ప్రసన్న అక్షరాభ్యాసము పోషణ ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత, హెచ్ ఎం అశోక్, ప్రధానోపాధ్యాయురాలు సుజాత, అంగన్వాడీ టీచర్స్ పద్మ, లక్ష్మి, గర్భవతులు బాలింతలు పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయ పునర్ నిర్మాణం..

**- 12 లక్షల తో విగ్రహ పున ప్రతిష్ట... - భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం...**

**సూర్య చిగురు మామిడి...**



మండలంలోని ఇందుర్తి గ్రామపంచాయితీ సమీపంలో దాదాపు 12లక్షల రూపాయాలతో పోచమ్మ తల్లి ఆలయ పునరనిర్మాణం చేపట్టి పోచమ్మ తల్లి విగ్ర హాన్ని బుధవారం ఘనంగా పునప్రతిష్ఠించినట్లు ఆలయ నిర్వాహకులు చింతపూల రవీందర్, చింతపూల అంజయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయం ముందు గణపతి హెూమంతో కార్యక్రమాలను ప్రారంభించి,పోచమ్మ తల్లి విగ్రహాన్ని పున ప్రతిష్ఠించినట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గోని అమ్మవారికి ప్రత్యేక పూజలునిర్వహించి మొక్కులు చెల్లించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని,వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడి పంటలు బాగపండాలని అమ్మావారిని వేడుకున్నారు. పోచమ్మ తల్లి పునర్ నిర్మాణంలో భాగస్వామ్యం అయి సహాకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ఆలయ నిర్వహకులు దన్యావాదాలు తెలియజేశారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పున్నం బాలరాజ్, చింతపూల రవిందర్,చింతపూల ఆంజయ్య,చింతపూల ఈశ్వరయ్య, చింతపూల మహేందర్,చింతపూల మల్లయ్య, చింతపూల తిరుపతి,గట్టు రమేష్, ఆకుల వెంకటేశ్,డాక్టర్ రాజేందర్, చింతపూల నాగయ్య,చింతపూల సాయ న్న, చింతపూల రాము, చింతపూల రమేష్,ఆకుల శ్రీనివాస్,ఆకుల మొగి లి, చింతపూల రాజయ్య,చింతపూల రవీందర్,మౌసం ఐలేష్, చింతపూల రాజయ్య, చింతపూల విజేయకు మార్,లక్ష్మయ్య పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో పద్మశాలీల సంబరాలు

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై పద్మశాలి సంఘం నాయకులు బుధవారం హుజురాబాద్ పట్టణ ంలో సంబరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ల ఫ్లెక్సీలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పద్మశాలి సంఘం నాయకులు వేముల యాదగిరి, కో కన్వీనర్ చిలకమారి శ్రీనివాస్, బండారి సదానందం, వడ్డేపల్లి రాజగోపాల్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, ఎలగందుల వెంకటేశ్వర్లు, దోమల కోటిలింగం, కూరపాటి రామచంద్రం, కొక్కుల రవి, కోమటి శ్రీనివాస్, కేఆర్ బిక్షపతి, గాజ సంపత్, వడ్డేపల్లి మధు, కొక్కుల అశోక్, మాచన రమేష్, గడ్డం సంపత్, కోడూరి శ్రీనివాస్, ఆడెపు శివకృష్ణ, వంగ చంద్రమౌళి, సబ్బని వెంకటేశ్వర్లు, సదానందం, కందుల తదితరులు పాల్గొన్నారు.

## వనం నుంచి జనంలోకి.... వచ్చిన జింక

**- కనపర్తిలో జింకను బంధించి ఫారెస్ట్ అధికారులకు అప్పగింత**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కనపర్తి గ్రామంలో బుధవారం సాయంత్రం వేళలో జింక గ్రామంలోకి రావడంతో గ్రామ మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి ల నేతృత్వంలో పట్టు కోవడానికి వెళితే పరుగెత్తుకుపోయి ంది. కాగా గ్రామస్తుల ఉపాయంతో వల వేసి పట్టుకొని స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో బంధించి ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు.



## కరెంట్ జీరో బిల్ పై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల మండల సంఘెం గ్రామంలో కరెంటు జీరో బిల్లుపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలో అమలులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కరెంటు జీరో బిల్లులు అందజేస్తుందని బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వమని అన్నారు .ప్రభుత్వ వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీ ల పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో జీరో బిల్లులను అందజేసి పటాకులు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోతుగంటి వెంకగౌడ్, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, బీసీ సెల్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముంజ రాజా గౌడ్ ,గ్రామ అభివృద్ధి కమిటీఅధ్యక్షుడు ఎన్నామనేని రామచంద్రరావు ,శనిగరపు రాజం, తీగల మహేష్ రెడ్డి,గ్రామ శాఖ కాంగ్రెస్ అద్యక్షుడు తుకారం, రంగు శంకర్, బతిని అనిల్, ఆలకొండ నవీన్ గౌడ్ ,కొత్తూరు నర్సయ్య,అలకొండ ప్రవీణ్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు మరియు, విద్యుత్ శాఖ అధికారులు ఏ ఈభూక్య శ్రీనివాస్, లైన్ మెన్ తస్లిమ్,జూనియర్ లైన్ మెన్లు సతీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు టేబుల్ మ్యాట్లను అందజేసిన బిజెపి నాయకులు

**సూర్య -కోరుట్ల**

ఓ ఎన్ జి సి అధ్వర్యంలో ఎంపీ ధర్మపురి అరవింద్ సౌజన్యంతో ప్రైమరీ స్కూల్ లో 1 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు బ్యాగ్స్, టేబుల్ మెట్ లను బుధవారం మండలంలోని పలు గ్రామాలలో అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా యూసఫ్ నగర్ మాజీ సర్పంచ్ తుకారాం గౌడ్ మాట్లాడుతూ ఎంపీ అరవింద్ కి పాఠశాలలో చదివే పిల్లలు అంటే చాలా ఇష్టం కాబట్టి మండలం లోని యూసుఫ్ నగర్ ,అయిలపుర్ లో మూడు ప్రైమరీ స్కూల్స్ కు సర్వరాజ్ పూర్ కి పైదిమాడుగు, జోగిన్ పల్లి, మాదాపూర్, చిన్న మెట్ పల్లి, మోహన్ రావు పేట, వెంకటా పూర్ ,సంగెం గ్రామాల ప్రైమరీ స్కూల్స్ కు అయా స్కూల్స్ సంఖ్యను బట్టి ప్రతి విద్యార్థికి ఆయా గ్రామ బిజెపి బూత్ అధ్యక్షులు ,మండల అధ్యక్షులు విజయ్ కుమార్ బిజెపి నాయకులు పాల్గొని అందజేశారు .ప్రైమరీ స్కూల్స్ హెడ్ మాస్టర్స్ టీచర్స్ పిల్లలు ఆనందం వ్యక్తం చేస్తూ ఎంపీ అరవిందెకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ అరే రాజం ,బూత్ అధ్యక్షులు శిరీష్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

వాగేశ్వరి మహిళా డిగ్రీ, కళాశాల కరీంనగర్ వారి ఆధ్వర్యంలో జాతీయ సేవ పథకం ( ఎన్ఎస్ఎస్)శీతాకాల శిబిరంలో భాగంగా మూడవ రోజు తిమ్మపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల రోడ్లను ఊడ్చి స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఇందులోభాగంగా గ్రామంలోని ప్రతీ ఇంటింటికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వెల్లి అంటువ్యాధులు ప్రభలకుండా ఇంటిచుట్టూ చెత్తా చెదారం లేకుండా చూసుకోవాలని గ్రామంలోని ప్రజలందరికీ తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమానికిరెడ్డి సంఘము అధ్యక్షులు ఎడ్ల అంజి రెడ్డి, రెడ్డి హాజరై వలంటైర్లతో పాటు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్కెట్ లో ఉన్న అవకాశాల గురించి వాలంటీర్స్ కు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయ్ కుమార్ ,మహేందర్,వాలంటీర్లను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ చెన్నోజు రమణ ,ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ నందగిరి స్వప్న,అధ్యాపకురాలు పొలవేని నిహారిక, అధిక సంఖ్యలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.






# శాంతి భద్రతల పరిరక్షణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

## - సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్య నగర్ లో పోలీసుల సెర్చ్ ఆపరేషన్

## -సరైన పత్రాలు లేని 52 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో స్వాధీనం. - సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి.

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి కోరారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందరయ్య నగర్ (శిక్ వాడా)లో బుధవారం తెల్లవారుజామున పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల్లో అభద్రతా భావాన్ని తొలగించేందుకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందన్నారు. పట్టణం, గ్రామంలోగాని, కాలనీలో గాని ఎవరైనా కొత్త వ్యక్తులు, నేరస్తులు వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా దీని ద్వారా తెలిసే అవకాశం



ఉందన్నారు. ఈ సందర్భంగా పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. మాదక ద్రవ్యాలు, గంజాయి వంటి మత్తు పదార్థాలు,పేలుడు పదార్థాలను నిలువచేశారో తెలుసుకునేందుకు పోలీసు జాగిలాల చేత తనిఖీలు చేపట్టారు. పోలీసు తనిఖీల్లో భాగంగా సరైన పేపర్లు,సరైన నంబర్ ప్లేట్స్ లేని 52 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో సీజ్ చేయడం జరిగిందని ,సబంధించిన వాహన దారులకు సరైన పాత్రలు చూపించి వాహనాలు తీసుకవేళ్ళవచ్చని డీఎస్పీ వెల్లడించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వారి వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్ తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే 100 నంబర్ కు ఫోన్ చేయడం ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని డిఎస్పి సూచించారు. గ్రామాలలో స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని ఆయన అన్నారు. భద్రతా పరమైన అంశాలలో,నేరాల నియంత్రణ లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తరచుగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తామని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడ్డా, గాంజాయి, గుడుంబా అక్రమ రవాణా, విక్రయాలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రవ ంలో పట్టణ సి.ఐ రఘుపతి, రూరల్ సీఐ సదన్ కుమార్,ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది, కేంద్రబలగాలు ,డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మధ్య మానేరు జలాశయం నుంచి నీటి విడుదల

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం మాన్వాడ వద్ద గల మధ్య మానేరు జలాశయం నుంచి నీటి విడుదల కొనసాగుతుంది . రైతుల కు సాగునీరు గ్రామాల్లో తాగునీటి అవ సరాల కోసం నీటిని విడుదల చేస్తు న్నారు జలాశయం నుంచి దిగువన ఎల్ఎండి జలాషయానికి 10 గేట్లను ఎత్తి 3500 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు కుడికాలువకు 550 క్యూసె క్కులు ఎడమ కాలువకు 10 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు .జలాశ యానికి ఎస్ఆర్ఎస్పీ నుంచి కానీ కాలేశ్వరం నుంచి కానీ ఎలాంటి ఇన్ఫో లేదు జలాశయం పూర్తిస్థామర్థ్యం 27.55 టీఎంసీలు కాగా ప్రస్తుతం 11.37 టీఎంసీల నీరు నిలువ ఉందని బుధవారం అధికారులు తెలిపారు.



# ఉచిత గాలి కుంటు వ్యాది నివారణ టీకాలు..

**సూర్య బోయినపల్లి**

బుధవారం మర్లపేట గ్రామంలో 180 పశువులకు ఎద్దులు, ఆవులు, గేదెలు, దూడలు గాలి సంబంధిత వ్యాధి నివారణ టికాలు ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్ నాయకులు భీం రెడ్డి మహేశ్వరరెడ్డి, లెంకల సత్యనారయణరెడ్డి, గుడ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా? కొమురయ్య ఆస్మిక తనిఖీ చేశారు. ఆయన మాట్లుడుతూం గాలికుంటు వ్యాధి పికార్నో వైరస్ వల్ల సోకుతుంది. పశువులకు 104, 106 వరకు జ్వరం వస్తుంది. నోటిలో బొబ్బలు ఏర్పడి చితకడం వల్ల సరిగ్గా మేత వేయక చొంగ కారుతుంది. గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడి చితడం వల్ల సరగ్గా నడవలేక - కుంటతాయి. పునరుత్పత్తి సామర్థ్యం తగ్గి గర్భసావాలు సంబవిస్తాయి. కొన్ని సందర్భాల్లో మరణం కూడా సంబవించవచ్చు గాలికుంటు వ్యాది చిత్య వ్యవ హయాసలతో కూడుకున్నందున నివారణ కారకు తప్పనిసరిగా నివారణ టీకాలు రైతులు వేయించుకోవలి- అని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డా?రమేష్, డా.శ్రీధర్ సిబ్బంది నరేందర్ శ్రీవాణి, గోపాలమిత శ్రీను, బేఫ్ నరేష్ రైతులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు ఘనంగా పాదపూజ కార్యక్రమం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం ఎలబాకలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులకి పాదపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రవ ానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై పండితుల సమ క్షంలో విద్యార్థులచే పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు, మామిడాలపల్లి హెచ్ఎం శోభారాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థిని, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో పాదపూజ కార్యక్రమంతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులకు మేము నమ్మకం కలిగించేలా వారి యొక్క ప్రవర్తన ఉండాలని, వారు విద్యపై ఆసక్తి తో ఉండి తిరిగి ఐదు సంవత్సరాల తర్వాత వృద్ధిలోకి వచ్చి మళ్లీ కలుసుకోవాలని, పాదపూజ కార్యక్రమానికి పరిపూర్ణత తేవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజా రెడ్డి, పావని, జయేందర్ రెడ్డి, వేణు, సతీష్ కుమార్, సత్యనారాయణ, రామస్వామి, సాబీర్ ఖాన్, రమేష్ యాదవ్, గ్రామ యువత, పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై పాదపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో శాలివాహన ఆడపడుచు కవయిత్రి స్వర్గీయ మొల్లమంబా జయంతి బుధవారం మండల శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శాలివాహన కులస్థులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం గౌరవ అధ్యక్షులు నల్లవెల్లి నవీన్, గణపతి, రంజిత్, వీణవంక మండల కుమ్మరి సంఘం అధ్యక్షులు ఆవునూరు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు చిలువేరు రమేష్, ప్రధాన కార్యదర్శి కొలిశెట్టి మొండయ్య, కోశాధికారి మందారపు నరేష్, కుమ్మరి సంఘం నాయకులు తిరుపతి, ప్రశాంత్, సురేష్ కుమార్, చంద్రయ్య, శంకరయ్య, కుమారస్వామి, మల్లయ్య, రమేష్, తిరుపతి, వివిధ గ్రామాల అధ్యక్షులు, కుమ్మరి కుల బంధువులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య సిరిసిల్ల టౌన్**

సబండ కులాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అన్నారు. 16 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ సిరిసిల్లలో సంబరాలు నిర్వహించారు. మంత్రివర్గ ఉప సంఘం ప్రత్యేక భేటీలో 16 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి,బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,ప్రభుత్వ విప్ శ్రీనివాస్ ఇలా చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కల నిరుపేద కులాలను అభివృద్ధి చెందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ నిర్ణయించడం హర్షణీయమని అన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న 16 కులాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి వారికి ప్రత్యేక హొదా కల్పించాలని కార్పొరేషన్ ఏర్పాటు చేశారని దీనిని మనందరం స్వాగతించాలని చెప్పండి ప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్,ఆకునూరి బాలరాజు,గడ్డం నరసయ్య, కాముని వనిత, ఆడెపు చంద్రకళ,మాన్య ప్రసాద్, గోలి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డిల చిరకాల స్వప్నం నెరవేరింది..

## -రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కూర అంజిరెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్**

రెడ్డి బిడ్డల అభ్యున్నతికి నిరుపేద రెడ్డి అభివృద్ధికి దోహదపడే రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ ను ప్రభుత్వం ఏర్పాటు చేయడాన్ని రాజన్న జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం హర్షిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు. కోల్పోతున్న రెడ్ల హక్కుల సాధన లక్ష్యంగా రెడ్డి బిడ్డలు ఏకతాటిపై రెడ్డి కార్పొరేషన్ సాధనకై ఏళ్ల తరబడి అనేక ఉద్యమాలు నిర్వహిoచారని,అధికారంలోకి రాగానే రెడ్ల ఆకాం క్షలు నెరవేరుస్తామని హామీ ఇచ్చిన ముఖ్యవ ంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి హామీ ప్రకారం కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడానికి స్వాగతిస్తూ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కూర అంజిరెడ్డి ఆధ్వర్యంలో సిరిసిల్లలో సంబ రాలు నిర్వహించారు. రేవంత్ రెడ్డి చిత్రపట ానికి పాలాభిషేకం నిర్వహించి టపాసులు పేల్చి,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కూర అంజిరెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఆనాడు ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి పదవి చేపట్టిన రేవంత్ రెడ్డి మూడు నెలల్లోనే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు వారి మంత్రివర్గ బృందానికి ప్రత్యేక ఉద్యమ అభినందనలు తెలిపారు. రెడ్లకు కార్పొరేషన్ ఏంటి? రిజర్వేషన్లు ఏంటి? అంటూ వెటకారంగా మాట్లాడిన రోజు నుండి రెడ్లలో కూడా పేదలు ఉన్నారని గుర్తించిన సంబండ రెడ్డి బిడ్డలు అవి సాధించే రోజు వరకు పలు రకాలుగా కార్యక్ర మాలు నిర్వహించి పేదరేడ్ల పక్షాన చేసిన నిరంతర పోరాటాల ఫలితమే ప్రస్తుత రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు బీజాలు పడ్డాయన్నారు. వేలాదిమంది రెడ్డి ప్రతినిధులు అరెస్టులు ,కేసులను ఇబ్బందులను నిర్బంధాలు ఎదుర్కొన్నగా 2019లో అగ్రవర్ణ పేదలకు పదిశాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఏర్పాటు కావడానికి, నేడు రెడ్డి



కార్పొరేషన్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం కావడానికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యమంలో పాల్గొన్న రెడ్డి ప్రతినిధులకు,రెడ్డి బంధువులకు జిల్లా సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .రాబోయే కాలంలో రెడ్ల హక్కుల సాధనలో మిగతా సమస్యలను పరిష్కారంలో అందరి సహకారంతో సాధించుకుందాం అని కూర అంజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి అధ్యక్షులు కనిమెని చక్రధర్ రెడ్డి,నేవురి వెంకట్ రెడ్డి,మద్దూరి రాము రెడ్డి, ఎడుమల భూపాల్ రెడ్డి,ఎడుమల హన్మంత రెడ్డి, కనిమేనీ శ్రీనివాస్ రెడ్డి,ఎగుమమిడి కృష్ణా రెడ్డి, బానపురం రంగారెడ్డి,బొందుగుల దేవి రెడ్డి, నల్ల నాగి రెడ్డి,బిచ్చాల రాజి రెడ్డి,కుంబాల మల్లారెడ్డి, గూడ విజయ్ రెడ్డి,మధుసూధన్ రెడ్డి,సంజీవ రెడ్డి, తిరుపతి రెడ్డి,పన్నా రెడ్డి,చల్ల రవిందర్ రెడ్డి,లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు

## - ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు త్వరలోనే శ్రీకారం
## - ఎట్టి పరిస్థితుల్లో త్రాగు, సాగు నీటికి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం
## - మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం
## - రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**సూర్య-గోదావరిఖని:**
తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని, తాము గతంలో అధికారంలో ఉన్న సమయంలోనే రాజీవ్ ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టిన సందర్భాన్ని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గుర్తు చేశారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రూ.142 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించే 355 అదనపు పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఇక్కడ 355 అదనపు పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం శంకుస్థాపన చేసిందని, ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందించే విధంగా కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఇప్పటికే ఇక్కడి మెడికల్ కళాశాలకు అనుసంధానంగా నర్సింగ్ కళాశాలను సైతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మంజూరు చేసిందని, తెలంగాణ విద్య, వైద్యం అగ్ర భాగాన ఉండేవిధంగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, భావితరాలకు మానవ వనరులను అందించే విద్యను గత ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని దీంతో, ఎక్కడి ఆసుపత్రికి వెళ్లిన వారి వివరాలు చెప్పడంతో వారికి గతంలో ఉన్న అనారోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వైద్యులు వైద్యం చేయడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టింది గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని, ఈ పథకానికి సంబంధించిన పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. ప్రాథమిక వైద్యం అందించే విధంగా ప్రతి ఏరియాలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు అధికారులు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని సూచించారు. ఆర్.ఎం.పి వైద్యులకు శిక్షణ అందించేందుకు ప్రణాళికలు సైతం చేపట్టాలని, వైద్య విద్యార్థులు ఎంబిబిఎస్ పూర్తి చేసిన తర్వాత, పోస్ట్ గ్రాడ్యుయేషన్, ఆ తర్వాత స్పెషలైజేషన్ చేయాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ మెషిన్ లెర్నింగ్ పై అవగాహన పెంచుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు కోరారు. దేశంలోని ఎయిమ్స్ మొదలగు ప్రముఖ వైద్య కళాశాల స్థాయిలో ఇక్కడి ప్రభుత్వ వైద్య కళాశాలలో సైతం విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే గ్యారంటీ పథకాల అమలుకు శ్రీకారం చుడడం జరిగిందని 23 కోట్ల జీరో టికెట్స్ ఉచిత బస్సు ప్రయాణం క్రింద అందించామని చెప్పారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ధి చేకూరేలా చూస్తామని, రామగుండం ప్రాంతంలో నిరుపేద ఆటో కార్మికులందరికీ ఇండ్ల స్థలాలు అందిస్తామని శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. రామగుండం ప్రాంతంలోని యువతకు పరిశ్రమలకు ఉపయోగపడే నైపుణ్యత కల్పించే శిక్షణ అందించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ముందుగా పెద్దపల్లిలో టాస్క్ సెంటర్ మంజూరు చేసామని, రామగుండం ఎమ్మెల్యే చొరవతో నైపుణ్య కేంద్రం త్వరలో రామగుండంలో ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ ఉన్న సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్.ఎఫ్.సి.ఎల్ వంటి పరిశ్రమల అనుసంధానం చేసే విధంగా మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ప్రైజెస్ (ఎం.ఎస్.ఎం.ఈ) పార్క్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని చెప్పారు. పెద్దపెల్లి జిల్లాలో సాగు, త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతిష్టమైన చర్యలు తీసుకుంటామని, గత ప్రభుత్వంలో ఉన్నవారు డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలలో వర్షాలు పడకపోవడం ద్వారా నీటి కొరత ఏర్పడిందని మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. ఆ ప్రభుత్వ పెద్దలు చేసిన తప్పిదాలకు తమను బాధ్యులను చేస్తూ ఆరోపణలు చేయడానికి ప్రజలు గమనిస్తున్నారని, సాంకేతిక పరిజ్ఞానంతో ఇంజనీర్ల పర్యవేక్షణలో కట్టాల్సిన బ్యారేజీలు అప్పటి ప్రభుత్వ పెద్ద తనకు ఇష్టం వచ్చినట్లు నిర్మించడం ద్వారా ఆ ఫలితాన్ని ఇప్పుడు మనం అనుభవించాల్సిన దుస్థితి ఏర్పడిందని, వారి అనాలోచిత చర్యలకు మనం బాధపడే రోజు వచ్చిందని అన్నారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలు అందించే దిశగా తమ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మహిళలకు అందించే రుణాలతో వారు ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని, బహుళజాతి కంపెనీలతో పోటీపడే విధంగా మహిళా సంఘాలు రాణించాలని మంత్రి ఆకాంక్షించారు. గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మహిళలను లక్షాధికారులను చేస్తామని చెప్పామని, ప్రస్తుతం మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రజలు ముఖ్యంగా మహిళలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు, నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ హిమబిందు, సింగరేణి ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ తదితరులతోపాటు సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు సమన్వయంతో పనిచేస్తూ జిల్లాను అగ్రగామిగా నిలపాలి

### -జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**
అధికారులందరూ సమన్వయం తో పనిచేస్తూ ఉత్తమ ఫలితాలు సాధించడం ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పిలుపునిచ్చారు. భుధవారం జిల్లా కలెక్టర్ చాంబర్ లో జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ , అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) పి గౌతమి ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టోర్స్ జిల్లా కార్యదర్శి డా.వినోద్ కుమార్, ట్రెజరర్ పి.బి. శ్రీనివాసాచారి, వైస్ ప్రెసిడెంట్ లు జి. శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ డా. కే. కొమురయ్య,పబ్లిసిటీ సెక్రటరీ మోహన్ రెడ్డి , ఈసి మెంబర్లు ఎన్.రాఘవేందర్, పి.లక్ష్మి రాజం, మల్లికార్జున్ రావు , డిపిఆర్ ఓ వి. శ్రీధర్ , డిపి ఓ వీర బుచ్చయ్య, మైనార్టీ సంక్షేమ శాఖ ఓఎస్డి సర్వర్ మియా, తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ పనులను వేగవంతం చేయండి

### - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**సూర్య జగిత్యాల ప్రతినిధి**
భూ సేకరణ పనులు త్వరిత గతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. బుధవారం రోజున కేంద్ర మంత్రిత్వ శాఖ కార్యదర్శి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో జాతీయ రహదారి నెంబర్ 63, రాష్ట్ర రహదారి 563 నిర్మాణ పనులకు భూసేకరణ పనులు నిర్దిష్ట సమయానికి సేకరణ జరగాలని సంభందిత మండల అధికారులను ఆదేశించారు. గతంలో సేకరించవలసిన భూములతో పాటు కొత్తగా ప్రతిపాదించిన భూముల సేకరణ కూడా తొందరగా చేపట్టాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీఓ మధుసూదన్, భూ కొలతల సహాయ సంచాలకులు వెంకట్ రెడ్డి, తహశీల్దార్లు, సంభందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఉత్తర తెలంగాణ ఎడారిగా మారితే చూస్తూ ఉండలేకపోయాం

### - ఎమ్మెల్యే గంగుల కమలాకర్
### - బాబ్లీ కేసులో కోర్టుకు హాజరైన ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, చింతకుంట విజయ రమణ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
తెలంగాణ ప్రాంత రైతుల భూముల ఎడారిగా మారుతుంటే చూస్తూ ఉండలేక ఆనాడు బాబ్లీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ధర్నా చేపట్టి ఆందోళనలు చేయడం జరిగి ందని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం మహారాష్ట్రలోని "బిలోలి సేషన్" కోర్టులో "బాబ్లీ కేసు"విషయంపై విచారణకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు , కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ , రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే లు హన్మంతు షిండే,కె ఎస్ రత్నం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ మహారాష్ట్రలోని వివాదాస్పద బాబ్లీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఆనాడు ధర్నా చేసేందుకు అప్ప టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నేత చంద్రబాబుతో పాటు మరో 14 మంది ఆందోళన లో పాల్గొ నడం జరిగిందని. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం తమ పై లాఠీ జార్జి చేయడంతో పాటు నాన్ బెయిలేబుల్ కేసులు పెట్టిందని అన్నారు. తెలంగాణకు వర ప్రదా యిని అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీళ్లు రాకుం డా బాబ్లీపై నిర్మిస్తున్నా అక్రమ ప్రాజెక్టులకు నిర్మాణానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టడం జరిగిందని అన్నారు. ఆనాడు అక్రమంగా లాఠీఛార్జ్ చేసి తీవ్రంగా గాయ పరిచారని , శ్రీరాంసాగర్ పైన ఆధా రపడి ఉన్న లోయర్ మానేర్ డ్యాం మిడ్ మానేర్ ప్రాజె క్టులకు నీరు రాకు ండా అప్పటిసమైక్య పాలకులు అడ్డుపడ్డారని అన్నారు. తమకు న్యాయస్థానాల మీద పూర్తిగా గౌరవం ఉందని నేడు బిలోలి సెషన్ కోర్టుకు హాజరు కావడం జరిగిందని వెల్లడించారు .



# సహకార సంఘాల అభివృద్ధికి చర్యలు..

### - అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**
జిల్లాలో ఉన్న వివిధ సహకార సంఘాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. బుధవారం జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశాన్ని కమిటీ సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ



జిల్లాలోని వివిధ సహకార రంగాలలో అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, డైరీ, మత్స్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో ప్రభుత్వం ద్వారా చేపడుతున్న వివిధ పథకాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, ప్రభుత్వం అందించే పథకాలను వినియోగిస్తూ సహకార సంఘాలను ఆర్థిక సంస్థలుగా శక్తివంతం చేయాలని అన్నారు. పంచాయతీ స్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సంఘాలలో అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని, 20 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లోని సాధారణ సేవా కేంద్రం ద్వారా రైతులకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తేవడం కొరకు సహకార సంఘాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవీందర్, జిల్లా మత్స్యశాఖ అధికారి, కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరిన్ని తపాలా శాఖ సేవలు

## - పెద్దపల్లి ఎస్పీ ప్రభాకర్

**సూర్య, హుజురాబాద్**

భారత ప్రభుత్వం ప్రజలకు మరిన్ని తపాలా శాఖ సేవలు అందుబాటులోకి తీసుకొని వచ్చిందని, ప్రజలు వాటిని వినియోగించుకోవాలని పెద్దపల్లి తపాలా శాఖ సూపరిండెంట్ పసునూరి ప్రభాకర్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాల్ లో తపాలా శాఖ సేవలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా శాఖలో ఉండే ప్రతి స్కీమ్ వ్యక్తి ఆర్థికాభివృద్ధికి, కుటుంబం సంక్షేమానికి ఉపయోగపడే విధంగా



ఉన్నాయని అన్నారు. రికరింగ్ డిపాజిట్, సేవింగ్ అకౌంట్, మహిళా సమ్మాన్ అకౌంట్, టైమ్ డిపాజిట్ అకౌంట్, పిఎల్ఐ / ఆర్పిఎల్ఐ ఇన్సూరెన్స్, వలన లాభాలు, ఆన్ లైన్ ట్రాన్షక్షన్ కోసం ఫోన్ పే లాంటి ఐపిపిబి అకౌంట్స్ లేదా అతి తక్కువ ప్రీమియం కి 10,15 లక్షల ప్రమాద భీమా కల్పిస్తున్నాం అని తెలిపారు. దీని వలన ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కలుగుతుందని పేర్కొన్నారు. పోస్టల్ శాఖ అందిస్తున్న ఆధార్ సేవలను హుజురాబాద్ పట్టణ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమ లో గ్రామీణ తపాలా ఉద్యోగులకు 2023 - 24 ఆర్థిక సంవత్సరానికి గాను సేవింగ్స్ ఖాతా, ఇన్సూరెన్స్, ఐపిపిబి పథకాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఐపి ఏ. మోహన్, హుజురాబాద్ హెడ్ పోస్ట్ మాస్టర్ ఊకంటి మహేందర్, జమ్మికుంట హుజురాబాద్ సబ్ డివిజన్ ల తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

## కోరుట్లలో హనుమాన్ దీక్షా స్వాములకు నిత్య అన్నదానం

**సూర్య -కోరుట్ల**



గురువారం నుండి అంజన్న మాలాధారణ వేసుకున్న స్వాములకు 41 రోజులు నిత్య అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు 22 వార్డు కౌన్సిలర్ మాడవేని నరేశ్ అన్నారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు .ఈ కార్యక్రమానికి వార్డు ప్రజలు,దేవాలయ కమిటీ సభ్యులు, దేవాలయ అధ్యక్షులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించగలర నీ ఆయన కోరారు.హనుమాన్ దీక్ష స్వాములు ఒకరోజు ముందుగా సమాచారం అందిస్తే 100.. 200. ..300 మంది ఎంతమంది స్వాములు ఉన్నా గాని ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఇట్టి అన్నదాన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం జిల్లా అధ్యక్షులుగా రెబ్బటి రాజశేఖర్..

**సూర్య ఇబ్రహీంపట్నం**



అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు అయిలబోయిన రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం అధ్యక్షులుగా రెబ్బటి రాజశేఖర్ యాదవ్‌ని నియమిస్తూ బుధవారం నియామక పత్రాన్ని అందచేసి సన్మానించారు. ఈ సందర్భంగా రెబ్బటి రాజశేఖర్ యాదవ్ మాట్లాడుతూ నాకు మద్దతు తెలిపి ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన రాష్ట్ర కార్యవర్గానికి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు మల్లేష్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులకు, మండల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు. యాదవుల ఐక్యతకు, అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పలుమారు మల్లేష్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బినవేని ముఖేష్ యాదవ్, బండ మల్లేశం యాదవ్, నాగరాజు యాదవ్, నరసయ్య యాదవ్ లు పాల్గొన్నారు

## ఇల్లందకుంటలో సిఐఎస్ఎఫ్ బలగాలతో పోలీసుల కవాతు

**సూర్య, ఇల్లందకుంట**

రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు నిర్భయంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, ఎలాంటి భయాందోలనలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణం లో వారు తమ ఓటు హక్కును వినియోగించుకొనుట కోసం వారికి మేమున్నామంటూ భరోసా కల్పించడానికి కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు సిఐఎస్ఎఫ్, డిస్టిక్ ఫోర్సులతో ఈ కవాతును నిర్వహించామని హుజురాబాద్ ఏసిపి సిహెచ్. శ్రీనివాస్ జి అన్నారు. అంతేకాకుండా సోషల్ మీడియాలో, వాట్సప్, ఇంస్టాగ్రామ్ లలో ఒక వ్యక్తిని, పార్టీని, మహిళలను కించపరచడం లాంటివి చేసినట్లయితే ఫార్వర్డ్ చేసిన వ్యక్తి, ఆ గ్రూపు అడ్మిన్ లపై ఎలక్షన్ కేసులు ఉంటాయని కావున ప్రజలు అలాంటి పనులు చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ కిషోర్, వీణవంక ఎస్సై తోట తిరుపతి, పోలీసు సిబ్బంది, సిఐఎస్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి..

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రం, వేములకుర్తి గ్రామలలో తెలుగు తొలి మహిళ కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను బుధవారం కుమ్మరి సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాధరపు దేవదాస్, నాంపల్లి రమేష్,రాధరపు ప్రభాకర్, అన్నరపు రాజరెడ్డి, రాధరపు ప్రకాష్,మారుపాక రమేష్,రాధరపు లింగం, ప్రవిణ్ తదితరులు పాల్గొన్నారు.

## సజ్జ పంటలో నివారణ చర్యలు.

**సూర్య ఇబ్రహీంపట్నం**

మండలంలోనీ గ్రామాలలో సజ్జ పంట పండిస్తున్న రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏవో దీపికా అన్నారు. బుధవారం మండలంలోని యామాపూర్ గ్రామంలో రైతు పండిస్తున్న సజ్జ పంటను సందర్శించి పలు సూచనలు చేశారు. సజ్జ పంటకు 15 నుండి 20 రోజుల వ్యవధిలో మోగి పురుగు, కత్తెర పురుగు వస్తున్నందున సూచించిన మందులను పిచికారి చేసుకోవాలని తద్వారా పంటను కాపాడుకోవచ్చని అన్నారు. ప్రారంభ దశలోనే నివారణ మందులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రవళి రైతులు పాల్గొన్నారు



## వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్సవంలో అడ్లూరి

**సూర్య ధర్మపురి:**

జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలోని గోదావరి తీరాన నెలకొని ఉన్న శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో బుధవారం జరిగిన స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని నూతనముగా ప్రారంభించిన షాప్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు అభినందనీయం...

**సూర్య శంకరపట్నం**

ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు అభినందనీయం ...కేబినెట్ సమయంలో మంగళవారం ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి శంకర పట్నం ముదిరాజ్ కులాస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారా ముదిరాజ్ మహాసభ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె స్వరూప ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...... తెలంగాణలో బీసీ జనాభాలో అత్యధికంగా జనాభా కలిగిన సామాజిక వర్గం ముదిరాజులదని, ముదిరాజులు ఎన్నో దశాబ్దాల నుంచి పోరాటాలు చేసినా కూడా గత ప్రభుత్వం పాలకులు పట్టించుకోలేదన్నారు, పార్టీలు మారుతున్న, నాయకులు మారుతున్న ముదిరాజులను పట్టించుకున్న నాయకులే లేరన్నారు, ఇప్పుడున్న అధికార పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు ఇచ్చిన మాట ను నిలబెట్టుకోవడం అభినందనీయం ఆమె అన్నారు,ఈ సందర్భంగా యావత్ ముదిరాజుల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,బిసి కార్పొరేషన్ ఏర్పాటుకై తీవ్రంగా కృషి చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ కి బీసీల తరపున ముదిరాజులు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.



## ప్లాస్టిక్ కవర్ల నిషేధం పై ర్యాలీ

**సూర్య శంకరపట్నం (సైదాపూర్)**

ప్లాస్టిక్ కవర్ల వాడకంపై పర్యావరణానికి పెను ప్రమాదం సంభవిస్తుందని, ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించాలని, ఎన్. ఎస్ .ఎస్ వాలంటీర్లు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. బుధవారము మండలంలోని లక్ష్మన్న పల్లి గ్రామంలో వి .ఎస్ . ఆర్ డిగ్రీ కళాశాల కు చెందిన ఎన్ .ఎస్ .ఎస్ . వాలంటీర్లు ర్యాలీ నిర్వహించి, లక్ష్మన్న పల్లె ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్ .ఎస్ .ఎస్ .క్యాంపు నిర్వహణలో భాగంగా మూడవ రోజు గ్రామంలోని ప్రధాన వీధులు , రహదారులను శుభ్రము చేసి గ్రామంలోని నర్సరీ కేంద్రంలో కలుపు మొక్కలను ఏరివేశారు. తదనంతరము ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ .ఎస్ .ఎస్ .ప్రోగ్రాం ఆఫీసర్ గబ్బేటితిరుపతి , కూనకోమల, పో రెడ్డిహరీష్, మాడుగుల అశోక్ ,వాలంటర్లు పాల్గొన్నారు.

## కొత్తగట్టు మత్స్య గిరింద్ర స్వామి హుండి లెక్కింపు

**సూర్య శంకరపట్నం**



శ్రీ మత్స్య గిరింద స్వామి హుండి లెక్కింపు దేవాలయం లో మంగళ వారం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు లెక్కింపు నిర్వహిం చినట్లు దేవాల యం ఈవో కే సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఈవో సుధాకర్ మాట్లాడుతూ 2024 సంవత్సరం బ్రహ్మోత్సవాల నిర్వహణలో స్వామివారికి ఏర్పాటు చేసిన హుండీల ద్వారా భక్తుల నుండి వచ్చిన ఆదాయం 8 లక్షల 40 వేల రూపాయలు, వెండి, బంగారం కూడా స్వామి వారికి కానుకల రూపంలో వచ్చినట్లు పేర్కొన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు హుండీలను లెక్కించి, పూర్తి ఆదాయాన్ని నివేదికలు తయారుచేసి ఉత్తర్వుల మేరకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి, ధర్మకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐని సన్మానించిన మండల అధ్యక్షుడు

**సూర్య శంకరపట్నం**



హుజురాబాద్ లో నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన రూరల్ సీఐ పులి వెంకట్, ని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, గద్దపాక,మాజీ సర్పంచ్ గోపగోని బసవయ్య గౌడ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట గద్దపాక సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ రెడ్డి,గద్దపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు జక్కుల కుమార్ లు ఉన్నారు.



## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య -కోరుట్ల**

రాష్ట్ర ప్రభుత్వం 16 కార్పొరేషన్ లను ఏర్పాటు చేయడం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ , ఎం ఎల్ సి జీవన్ రెడ్డి , జువ్వడి నర్సింగ్ రావు చిత్రపటాలకు పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతుబడుగు బలహీనవర్గాల ,ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడ్డ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆయా వర్గాలు అభివృద్ధి చెందుతాయని ఈ ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చెబుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక సమాజం లోని వెనుకబడ్డ వివిధ కులాలకు కార్పొరేషన్లుఏర్పాటు చేయడం చరిత్రత్మక నిర్ణయం అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, జిల్లా బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమల సత్య నారాయణ, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నయీమ్, బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పొన్నం తిరుపతి గౌడ్, మాజీ కే డి సి సి డైరెక్టర్ నగు నూరి గంగాధర్ గౌడ్, కౌన్సిలర్ సంగని లింగయ్య యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్ల కిషన్ గౌడ్, ఎండి రహీం, చిలువేరి దశ గౌడ్, వెంకటేశం గౌడ్, నరసయ్య, మురళి ,ఎల్ల గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

# పంట పొలాలకు నీళ్ళ విడుదల పై రైతుల హర్షం

## - సహకరించిన ప్రణవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు

**సూర్య, వీణవంక**

శంకరపట్నం మండలం కల్వల ప్రాజెక్టు నుండి కల్వల, వీణవంక, రామకృష్ణపూర్, లస్మక్కపల్లి, పోతిరెడ్డిపల్లి, నర్సింగాపూర్ ఆయా గ్రామాలకు బుధవారం సుమారు వందల ఎకరాల పంట పొలాలకు నీళ్ళు వదిలిన సందర్భంగా మండల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి పంట పొలాలకు నీరు లేక ఇబ్బందులు పడతున్న రైతన్నలను దృష్టిలో ఉంచుకుని పలువురు మాజీ



సర్పంచులు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబుకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ప్రణవ్ బాబు సంబంధిత ఇరిగేషన్ అధికారులతో వీడియో కాల్ లో మాట్లాడి సంబంధిత గ్రామాలకు నీరు వదిలిపెట్టేటట్లు చర్యలు చేపట్టామని ఆదేశించారు. దీంతో స్పందించిన అధికారులు నీటిని వదిలిపెట్టారు. నీటి విడుదలకు సహకరించిన వొడితల ప్రణవ్ కు మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా నీటిని వదిలిన అనంతరం ప్రణవ్ బాబు రైతులతో వీడియో కాల్ చేసి మాట్లాడి అధైర్యపడవద్దని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



## పదవ తరగతి పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించాలి

**సూర్య,రాయికల్**

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు పరీక్షలు బాగా వ్రాసి వందశాతం ఫలితాలను సాధించి పాఠశాలకు,గ్రామానికి,తల్లిదండ్రులకు ఉపాధ్యాయ ులకు మంచిపేరు తేవాలని రామాజీపేట్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్ అన్నారు. బుధవారం తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు ఇచ్చిన వీడ్కోలు పార్టీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచిగా చదివి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలనీ,చదువును మధ్యలోనే ఆపివేక ాడదని, చదువు,జ్ఞానంతోనే బంగారు భవిష్యత్తు నిర్మితమవుతదని అన్నారు. ఆధునిక సాంకేతిక యుగంలో విద్యనే వజ్రాయుధం లాంటిదని, దేశభక్తి,జాతీయ భావాలు కలిగి దేశం గర్వించే పౌరులుగా ఎదగాలని ఆశించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్,సీనియర్ ఉపాధ్యాయులు తెనుగు రమేష్, సతీష్ కుమార్, శ్రీనివాస చారీ,విజయ్,బూసి రమ,అంజుం బేగం, మైస శేఖర్,ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో లాండ్రి షాఫ్ దగ్ధం

**సూర్య మల్లాపూర్**



విద్యుత్ ఘాతంతో లాండ్రి షాఫ్ దగ్ధమైన సంఘటన మండలంలోని సంగెం శ్రీరాం పూర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. బాధితుడు అరిపల్లి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం. జీవనా ధారం గా గత కొంతకాలంగా లాండ్రి షాప్ నడ పిస్తూ కుటుంబాన్ని సాకాడు. మంగళ వారం రాత్రి పదకొండు గంటల సమ యంలో విద్యుత్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం సంభవించి మంటలో ఆర్పే లోపే తీవ్ర నష్టం వాటిల్లిందని వాపోయాడు. సంఘటన స్థలాన్ని మండల రెవెన్యూ సిబ్బంది బుధవారం పరిశీలించి నష్ట పరిహారాన్ని అంచనా వేసారు. మిషనిరి, దుస్తులు కాలిపోవడంతో సుమారు రెండు లక్షల తొంభై వేల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు.

## వీరశైవ లింగాయత్ బలిజ కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం.

**జిల్లా సంఘం సభ్యులు మాణిక్యం గంగాధర్**

**సూర్య,రాయికల్**



రాష్ట్ర వీర శైవ లింగ యాత్ బలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల జగిత్యాల జిల్లా వీర శైవ లింగాయత్ నాయకులు మాణిక్యం గంగాధర్ హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి సందర్భంగా అయన మాట్లాడుతు రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం,తెలంగాణ రాష్ట్రం ఎప్పటి నుండో డిమాం డ్ చేస్తున్నా కార్పొరేషన్ ను, నూతన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడగానే,వీరశైవ లింగాయత్ లింగ బలిజ ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయుటకు నిర్ణయించడం అభినందనీయం అని,రాష్ట్ర వ్యాప్త వీరశైవ లింగాయత్ లింగ బలిజల చిరకాల కోరిక నెరవేర్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సహచర మంత్రులకు, జగిత్యాల జిల్లా వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం తరపున ధన్యవాదాములు తెలియచేస్తున్నాము అని,అధికారం వచ్చిన వంద రోజుల్లో సుస్థిరమైన ప్రజా పాలన ఏర్పాటు దిశగా అడుగులు వేస్తూ,చారిత్రక నిర్ణయం తీసుకొని,బీద వీరశైవ లింగాయత్ లింగ బలిజల సంక్షేమానికి దోహద పడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి,యావత్ తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజలు సర్వదా రుణపడి ఉంటారని గంగాధర్ తెలిపారు.

## ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు.

**సూర్య,రాయికల్**

భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన సందర్భంగా రాయికల్ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో రాయికల్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు,గర్భిణిలకు పండ్లు,బ్రేడ్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత ఆయురారోగ్యాలతో జీవించాలని,ప్రజలకు సేవలు చేస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ బర్కం మల్లేష్,యూత్ నాయకులు సుతారి తిరుపతి,సాయి కిరణ్ ,వెంకటేష్ ,సూర్యం, అమిత్,తేజ,వంశీ,రవితేజ,రాజేష్,రాంప్రసాద్, నవీన్ మరియు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## డిఏ, పీఆర్సీ బకాయిలు చెల్లించాలి.

**సూర్య,రాయికల్**



రాయికల్,భూపతిపూర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధి లో పని చేస్తున్న ఉపాధ్యాయుల డీఏ బకాయలు చెల్లించాలని పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. రాయికల్ లో బుధవారం జరిగిన సంఘ సమావేశం లో ఆయన మాట్లాడుతు ఈ సంత్సరంతో పాటు,గత సంత్సరం డీఏ బకాయలు రాక సీపీఎస్ ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. జిల్లా లో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు పీఆర్సీ బకాయిలు మూడు మాత్రమే వచ్చాయని, ఇంకా 15 బకాయిలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి అంతడుపు గంగారాజం,మండల అధ్యక్షులు రాపర్తి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి తాటిపాముల రమేష్,కార్యదర్శి దొంతి సతీష్,కడకుంట్ల అభయరాజ్,ఉషకోలా రాము,లక్కడి రాజారెడ్డి,సిలివెరీ రమేష్,సురేందర్, హరికృష్ణ లు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న లక్ష్మీ నృసింహుడి ఆలయం

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్రా వుపేట గ్రామంలో గుట్టపై స్వయం భుగా వెలసిన శ్రీ నాగపెల్లి లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం బ్రహ్మోత్స వాలకు ముస్తాబవుతుంది. ఈ నెల మార్చి 20నుండి24వతేది వరకు 5 రోజుల పాటు స్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా కనుల పండువగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, కోశాధికారి కుమ్మరి వెంకటేష్ తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 20వ తేదీన వసంతోత్సవం,శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం. 21న అశ్వావాహనోత్సవం .23న గిరిప్రదక్షణ,24తేదీన రథోత్సవం, జాతర, స్వామి వారి ఏకాంత సేవ కార్యక్రమాలు జరుగుతున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు. ఐదు రోజుల పాటు స్వామివారి జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. జాతర ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుండి వేలది సంఖ్యలో భక్తులు పాల్గొంటారాని,భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు, వాప ానాల పార్కింగ్ స్థలం,టాయిలెట్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు. స్వామి వారి కళ్యాణ ం,రథోత్సవం,ఉద్వాసన పూజలను ప్రధాన అర్చకులు విష్ణువర్ధనా చార్యులు ఆధ్వర్యంలో నిర్వహించనున్నాట్లు వారు పేర్కొన్నారు.

## ముగ్గురు ఎంపీఓల డిప్యూటేషన్ బదిలీలు

**సూర్య, సెంటినరీ కాలనీ :**

పెద్దపల్లి జిల్లాలో ముగ్గురు ఎంపీఓ లను బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. రామగిరి ఎంపీవో కాటం భాస్కర్ ను ఓదెల మండలం కు, ఎండి.వాజిద్ ను ఓదెల నుండి అంతర్గం కు, సమ్మి రెడ్డి ని అంతర్గం నుండి రామగిరి మండలం కి డిప్యూటేషన్ పై బదిలీ చేశారు.



## పి ఎం - సూరజ్ జాతీయ పోర్టల్ ప్రారంభం

**- పాల్గొన్న జిల్లా కలెక్టర్, అధికారులు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారతా మంత్రిత్వ శాఖ ద్వారా ఈరోజు ప్రధాన మంత్రి - సూరజ్ జాతీయ పోర్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమం దేశ వ్యాప్తంగా వర్చువల్ గా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా బుధవారం రోజున ఘనంగా ప్రారంభించబడింది. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మాట్లాడుతూ అణగారిన వర్గాలకు చెందిన వారి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక రకాలైన సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమాని కోసం అందరూ వీక్షించేలా %×ఱూజ% లోని సమావేశ మందిరంలో ప్రత్యేక తెరను ఏర్పాటు చేసి ప్రదర్శించారు. అంతకుముందు పలు రాష్ట్రాల్లో కేంద్ర పథకాల ద్వారా లబ్ది పొందిన వారిచే ప్రధాన మంత్రి నేరుగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, అదనపు కలెక్టర్ దివాకర, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ శంకర్ హెంబ్రం, ఎల్డీఎం వెంకట్ రెడ్డి, డీఆర్డీఏ పీడీ సంపత్ రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మీనారాయణ, డీఎస్సీడీవో రాజ్ కుమార్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సాయి బాబా, జిల్లా అధికారులు, మున్సిపాల్టీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్ లో నీటి నిల్వలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్పుర్ మండలం గుండారం రిజర్వాయర్ లోని నీటి నిలువలను జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆది రెడ్డి పరిశీలించారు. డి-83 లోని 29 ఎల్,30 ఎల్ మరియు 31 ఎల్ సాగు కాలువలు కలియదిరిగి-నీటి తడులు అందుతున్న విధానాన్ని పరిశీలించారు. ప్రస్తుతం వరి పంట పొట్టదశ మరియు గింజ పాలు పోసుకునే దశను ఉన్నందున, ప్రస్తుతం ఎస్సారెస్పీ ద్వారా డి-83 విడుదల చేస్తున్న 6వ తడి నీటిని సమర్థవంతంగా మరియు సక్రమంగా వినియోగించుకోవాలని, ప్రాజెక్టులో తక్కువ నీళ్లు ఉన్నందున ఎస్సారెస్పీ నీరును పొదుపుగా కాలువల ద్వారా పంపబడిన వాటిని జాగ్రత్తగా వాడుకోవాలని ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆది రెడ్డి పలు రైతులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్, ఏఈఈ లు వెల్దండి ప్రసాద్, పాక రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాపు కార్పోరేషన్ ఏర్పాటు హర్షణీయం.

**సూర్య పెద్దపల్లి.**



మున్నూరు కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని మున్నూరు కాపు యూత్ రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ తెలిపారు. జిల్లా కేంద్రంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కార్పోరేషన్ ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీ, రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు, ఆది శ్రీనివాస్, సహచర మంత్రులకు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కుల సభ్యుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. 15 సంవత్సరాల పోరాటం మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ కల సాకారమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పెట్టి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యి 100 రోజుల ముందే మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఇచ్చి మాట నిలబెట్టుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆకుల స్వామి వివేక్ పటేల్ ధన్యవాదాలు తెలిపారు.

## పారిపోయి వచ్చిన అమ్మాయిలను తల్లిదండ్రులకు అప్పగింత..

**సూర్య పెద్దపల్లి**



చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు అమ్మాయిలు ఇంట్లో నుండి పారిపోయి వచ్చి ఆదివారం రామ గుండం రైల్వేస్టేషన్లో అను మాన స్పదంగా తిరుగుతుండగా వారిని గమనించిన జి ఆర్ పి పోలీసులు చైల్డ్ హెల్ప్ లైన్-1098 వారికి సమాచారం అందించగా వెంటనే %ణజూఖ% స్టాఫ్ %జనూ% కౌన్సిలర్ రైల్వే స్టేషన్ కు చేరుకొని, పిల్లల వివరాలు తెలుసుకొని వారి తల్లిదండ్రులకి సమాచారాన్ని అందించి ముగ్గురు అమ్మాయిలకు స్థానిక తబితా %జజ×% లో తాత్కాలిక నివాసం కల్పించారు. బుధవారం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు ముగ్గురు అమ్మాయిలను హాజరుపరచగా తల్లితండ్రులకు పారిపోయి వచ్చిన అమ్మాయిలకు కౌన్సిలింగ్ ఇచ్చి బుధవారం తల్లిదండ్రులకు అప్పగించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు .

# చలివేంద్రం ప్రారంభించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

వేసవి కాలంలో ప్రయాణికులకు మంచినీరు ఇబ్బందులు తలెత్తకుండా చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ముజామిల్ ఖాన్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని బస్ స్టాప్ వద్ద తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం పెద్దపెల్లి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బుధవారం కలెక్టర్ ప్రారంభించారు. చలివేంద్రం ద్వారా రాబోయే వేసవి కాలంలో ప్రయాణికులకు మంచినీరు ఉపయోగపడుతుందని అన్నారు. ప్లాస్టిక్ గ్లాసులు వినియోగించవద్దని చల్లని నీరు



ఎల్లవేళలా ప్రయాణికులకు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ బస్ స్టాప్ వద్ద బస్సులు ఆపడం లేదని మహా మహిళా ప్రయాణికులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన కలెక్టర్ కలెక్టరేట్ వద్ద రిక్వెస్ట్ స్టాప్ కాకుండా పర్మినెంట్ బస్సు స్టాప్ ఏర్పాటు చేయాలని గోదావరిఖని డిపో మేనేజర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాస్, కార్యదర్శి ఎం. మహేష్, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, కలెక్టరేట్ సి సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాష్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం వంశీకే బీసీ పోరాట సమితి మద్దతు

**సూర్య పెద్దపల్లి**



పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేయబోతున్న గడ్డం వంశీకే బీసీ పోరాట సమితి మద్దతిస్తుందని తెలంగాణ బిసి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ యువనేత గడ్డం వంశీకి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వాలని అదిస్టానాన్ని కోరామన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని గడ్డం వంశీకృష్ణకు ఇచ్చినట్లయితే పార్లమెంటు పరిధిలో పరిశ్రమలు, నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందన్నారు. వంశీకృష్ణ తన తాత ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాడని పేర్కొన్నారు. విశాఖ ట్రస్టు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. గత 50 సంవత్సరాలుగా పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో జరిగిన అభివృద్ధి అంతా కూడా కాకా వెంకటస్వామి, వివేక్ వెంకటస్వామి హయాంలోనే జరిగిందన్నారు. కాబట్టి వంశీకృష్ణకు టికెట్ ఇచ్చినట్లయితే భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్ రాజయ్య, నాయకులు భూషణవేని సురేష్ గౌడ్, దొడ్డుపల్లి జగదీష్, తూముల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకే లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు మాత్రమే లేబర్ ఇన్సూరెన్స్ కార్డు వర్తిస్తుందని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. సోషల్ మీడియాలో లేబర్ ఇన్సూరెన్స్ కార్డుకు గవర్నమెంట్ ఉద్యోగులు తప్ప తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ అర్హులు అని తప్పుడు ప్రచారం జరుగుతోందని, అదంతా అవాస్తవమని అన్నారు. తెలంగాణ బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా మాత్రమే లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు కార్మిక శాఖ అధికారి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ జారీ చేస్తారన్నారు. కొంతమంది నాయకులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తూ నిజమైన కార్మికులు పొందవలసిన సంక్షేమ పథకాలను ప్రక్కత్రోవ పట్టిస్తున్నారని అన్నారు. మా కార్మికుల పొట్టకొట్టకుండా వెల్ఫేర్ బోర్డు నుండి రావలసిన సంక్షేమ పథకాలు గాని గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు గాని నాయకులు మా కార్మికుల పక్షాన ప్రభుత్వాన్ని ఒప్పించి కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాన్ని చూసి కార్మికులు భయభ్రాంతులకు గురవుతున్నారని అలా ప్రచారం చేసే వారిపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.

## సింగరేణి విజిలెన్స్ కు ముగ్గురు అధికారుల బదిలీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో విజిలెన్స్ డిపార్ట్మెంట్ కు ముగ్గురు అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగూడెం పివికె-5 ఇంక్లైన్ లో అడిషనల్ మేనేజర్ గా పనిచేస్తున్న సయ్యద్ షాకీర్ మొహియుద్దీన్ ను, బెల్లంపల్లి ఏరియా వర్క్షాప్ లో డివైఎస్ఈ(ఈఅండ్ఎం) ఎండి.గౌసుద్దీన్ ను, భూపాలపల్లి డివిజన్ కెటికె ఓసీపీ-2 లో డిప్యూటీ సూపరిండెంట్ సర్వే ఆఫీసర్ కందుకూరి రామకృష్ణ ను విజిలెన్స్ డిపార్ట్మెంట్ కి బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

## పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏసిపి.

**సూర్య ఓదెల**



పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను పెద్దపల్లి ఏసిపి కృష్ణ బుధవారం రోజు తనిఖీ చేశా రు. ఈ సంద ర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఆయ న పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు వాటి వివరాలు అడిగి తెలుసు కున్నారు. పలు కేసులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుల త్వరగా పరిష్కరించాలని సిబ్బందికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## కల్వచర్లలో సిమెంట్ రోడ్ల పనులు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని కుర్మపల్లి లో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మంజూరైన రూ.10 లక్షల అంచనా గల రెండు సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చాలా కాలం నుండి బురదమయం తో బాధపడుతూ కాంగ్రెస్ నాయకుల ద్వారా మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకురాగా హామీ ఇచ్చిన మాటతో మంజూరు చేయడం పట్ల మంత్రి కి వాడప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిపాక సారయ్య, ఎంపిటిసి కొట్టె సందీప్, మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి, మాజీ సర్పంచులు దేవ రామస్వామి, గంట పద్మ, మాజీ ఉప సర్పంచులు ముచ్చకుర్తి శ్రీనివాస్, వేము కనకయ్య, కాంగ్రెస్ నాయకులు వేముల వెంకటేశ్వర్లు, వీరబోయిన రాజమౌళి గౌడ్, వేముల సంపత్, రేండ్ల కృష్ణమూర్తి, ఈరు సతీష్, దాసరి మనోజ్, వేముల చంద్రయ్య, చొప్పరి రాజయ్య, వేముల అనిల్ నేత, గ్రామస్తులు వేముల రాజయ్య, అప్పాల మధునయ్య, దాసరి పోశం, బిల్ల సుదర్శన్, బూర్ల పున్నంచంద్రయ్య, వేము జయ, బిల్ల సరస్వతి, పెద్ది సుగుణ, వేముల భూమక్క, బూర్ల పోసాని తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మించిన దానం లేదు

**-ఆర్జీ-3 అధికార ప్రతినిధి ముప్పిడి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రక్తదానం మించిన దానం లేదని ఆర్జీ-3 అధికార ప్రతినిధి ముప్పిడి రవీందర్ రెడ్డి అన్నారు. సెంటినరీ కాలనీ లోని రాణీ రుద్రమ దేవి స్టేడియం లోని సీఈఆర్ క్లబ్ లో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధి గ్రస్తులకు రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా ఆర్జీ-3 ఏరియా పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి పాల్గొని రక్తం దానం చేశారు. రక్త దానం చేయడం ఆరోగ్యకరమని, రక్తం దానం చేయడం వల్ల ముగ్గురికి ప్రాణం పోసిన వాళ్లమవుతామని అన్నారు. ఈ సృష్టిలో అన్ని కృత్రిమంగా కనిపెట్టిన, రక్తాన్ని మాత్రం కనిపెట్టలేదని అన్నారు. ఒక రక్తాన్ని మాత్రమే ఒక మనిషి నుంచి ఇంకో మనిషికి ఎక్కించి ప్రాణాలు కాపాడాలి అని చెప్పారు కావున అందరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాటం సత్యం, జక్కుల దామోదర్ రావు, పర్సనల్ ఆఫీసర్ సునీల్, సేవా సంస్థ వాలంటీర్స్ బొడ్డు వినయ్ కుమార్, బోయినపల్లి శ్రీకాంత్ రావు, చంద్రశేఖర్, ప్రదీప్, గాండ్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా ఫేర్ వెల్

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో బుధ వారం రాత్రి పాఠశాల డైరెక్టర్ థామస్, ప్రిన్సిపాల్ మనోజ్ ల ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా ఫేర్ వెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి గడిపిన సంవత్సరాలకు మరియు ఆనందకరమైన క్షణాలను గుర్తు చేసుకోవడానికి ఈ కార్యక్రమం అంకితం చేయబడిందని అన్నారు. విద్యార్థులు వినోదం చదువుల మధ్య సమతుల్యతను పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్య వైశ్యులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ప్రకటించిన సందర్భాన్ని పురస్కరించుకొని సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు రామగిరి మండల ఆర్యవైశ్యులు పాలాభిషేకం చేశారు. పేద, మధ్యతరగతి అందరికీ ఉపయోగపడే విధంగా నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి 10 సంవత్సరాలు గడుపుతూ అప్పుడూ ఇప్పుడు అని మాయ మాటలతో కాలయాపన చేసారే తప్ప చేసింది ఏమీ లేదని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొందరగా కార్పొరేషన్ ప్రకటన చేయడం హర్షణీయం అని అన్నారు. పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు ముస్త్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రామగిరి మండల సంఘం అధ్యక్షుడు గూండా శ్రీనివాస్, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ చైర్మన్ కురిమిళ్ళ సుధాకర్, యువజన సంఘం మండల అధ్యక్షుడు కాసం సంతోష్, జిల్లా ఆర్యవైశ్య సంఘం జాయింట్ సెక్రటరీ దొంతుల సురేష్, సంఘం నాయకులు రావికంటి గుండయ్య, గుండా శంకరయ్య, కేసెట్టి శ్రీనివాస్, సామ శ్యాంసుందర్, తోట ప్రసాద్, ఇల్లందుల కరుణాకర్, కాసనగొట్టు రమేష్, కొమురవెల్లి వెంకటరమణ, దొడ్ల శ్రీనివాస్, గుండా రమేష్, వట్టం శ్రీనివాస్, నరహరి సంతోష్, దోడ్ల మల్లిఖార్జున్, కాసనగొట్టు సురేష్, పల్లేర్ల శ్రీధర్, రావికంటి అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## 18 వ సారి రక్తదానం చేసిన మాజీ జెడ్పిటిసి గంట

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ లో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధి గ్రస్తులకు ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి 18వ సారి రక్తదానం చేయడం ద్వారా తోటి వారికి ఆదర్శంగా నిలవడం జరిగింది. ప్రతి సంవత్సరం పాల్గొంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి ని స్వచ్ఛంద సంస్థ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రక్త దానం చేయడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడిన వాళ్ళం అవుతామని, మన రక్తం రిఫ్రెష్ అవ్వడం వల్ల ఆరోగ్యంగా ఉంటాం కావున ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి రక్తదానం చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కాటం సత్యం, సేవా సంస్థ సభ్యులు బొడ్డు వినయ్, బోయినపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.



## సెంటినరీ కాలనీ లో ఘనంగా కవితక్క జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని సెంటినరీకాలనీలో బుధవారం జాగృతి అధ్యక్షురాలు మైదం స్వప్న ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవితక్క 46 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆరెస్, టీబీజీకేఎస్ ముఖ్య నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. రాబోయే రోజుల్లో కవితక్క మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, వైస్ ఎంపీపీ కాపురవేన శ్రీదేవి - భాస్కర్, నాయకులు నాగెల్లి సాంబయ్య, దేవ శ్రీనివాస్, మేడగోని రాజన్న, పింగిలి సంపత్ రెడ్డి, దాసరి మల్లేష్, కేశవరావ్, శ్రీకాంత్ రావు, సైండ్ల సత్యనారాయణ, మైదం సతీష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## కె.వి.కే తోట లకు వేలం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల కృషి విజ్ఞాన కేంద్రం ఆవరణలో గల 383 మామిడి మరియు 590 సపోట తోటలకు ఈ నెల 19వ తేదీన వేలం పాట నిర్వహిస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. రూ.వెయ్యి ధరావత్ గా చెల్లించి వేలంపాట లో పాల్గొనాలని తెలిపారు.